

కలెక్టర్ సమక్షంలో స్ట్రాంగ్ రూముకు సీల్ వేస్తున్న దృశ్యం

70.02% ఓటింగ్

2019 ఎన్నికలతో పోల్చితే 3.88 శాతం అధికం

అత్యధికంగా భీమిలిలో 75.96 శాతం

అతి తక్కువగా దక్షిణ నియోజక వర్గంలో 63.42 శాతం

- మొత్తం ఓటర్లు 20,12,373
- పోలైన ఓట్లు: 14,09,118
- విశాఖ పార్లమెంటు నియోజకవర్గం వరకూ చూస్తే 71.11 శాతం.. గతం కంటే 3.85 శాతం పెరుగుదల
- అత్యధికంగా ఎస్.కోటలో 85.45 శాతం నమోదు

విశాఖపట్నం, మే 14 (ఆంధ్రజ్యోతి):

విశాఖ జిల్లాలో గత ఎన్నికల (2019) కంటే పోలింగ్ శాతం స్వల్పంగా పెరిగింది. సోమవారం ఉదయం నుంచి రాత్రి వరకు జరిగిన పోలింగ్‌లో జిల్లాలో 70.02 శాతం మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. గత ఎన్నికల్లో 66.24 శాతం మంది ఓటేయగా, ఈ పర్యాయం 3.88 శాతం పెరిగి 70.02 శాతానికి చేరింది.



ఏయూ ఇంజనీరింగ్ కళాశాలలో స్ట్రాంగ్‌రూము వద్ద పోలీసు పహారా

జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో మొత్తం 20,12,373 మందికిగాను 14,09,118 మంది (70.02 శాతం) ఓటు వేశారు. వీరిలో పురుషులు 9,92,768కిగాను 6,85,877 మంది (69.02 శాతం), మహిళలు 10,19,487లో 7,23,197 (70.93 శాతం), ఇతరులు 118కి 44 మంది (37.28 శాతం) ఓటేశారు. నియోజకవర్గాల వారీగా చూస్తే అత్యధికంగా భీమిలిలో 3,63,013కి 2,75,747 (75.96 శాతం) మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఆ తరువాత పెందుర్తిలో 74.38 శాతం, గాజువాకలో 69.83, విశాఖ పశ్చిమలో 69.78, తూర్పులో 68.24, ఉత్తరంలో 64.63 శాతం, అతి తక్కువగా విశాఖ దక్షిణ నియోజకవర్గంలో 2,16,770కి 137474 మంది (63.42 శాతం) ఓటేశారు.

కాగా విశాఖ పార్లమెంటు నియోజకవర్గం వరకూ పరిశీలిస్తే 71.11 శాతం మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. పార్లమెంటు నియోజక వర్గ పరిధిలో 19,27,303 మందికిగాను 13,70,484 మంది ఓటు వేశారు. ఎస్.కోటలో అత్యధికంగా 85.45 ... మిగతా 6వ పేజీలో

విశాఖ జిల్లాలో పోలైన ఓట్ల శాతం వివరాలు

నియోజకవర్గం	పురుషులు	పోలైన ఓట్లు	మహిళలు	పోలైన ఓట్లు	ఇతరులు	పోలైన ఓట్లు	మొత్తం ఓట్లు	పోలైన ఓట్లు	శాతం
భీమిలి	1,78,090	1,35,301	1,84,908	1,40,446	14	0	3,63,013	2,75,747	75.96
విశాఖ తూర్పు	1,42,540	96,224	1,49,646	1,04,324	20	15	2,92,206	2,00,563	68.64
విశాఖ దక్షిణ	1,06,444	66,260	1,10,293	71,209	33	5	2,16,770	1,37,474	63.43
విశాఖ ఉత్తర	1,40,788	9,01,240	1,44,979	94,566	22	13	2,85,789	1,84,703	64.63
విశాఖ పశ్చిమ	1,05,202	71,154	1,08,226	77,781	11	7	2,13,439	1,48,942	69.78
గాజువాక	1,67,122	1,14,244	1,66,487	1,18,105	12	0	3,33,611	2,32,949	69.83
పెందుర్తి	1,52,592	1,11,970	1,54,948	1,16,766	5	4	3,07,545	2,28,740	74.38
జిల్లా మొత్తం	9,92,768	6,85,877	10,19,487	7,23,197	118	44	20,12,373	14,09,118	70.02

అంచనాల్లో అభ్యర్థులు

పోలింగ్ ముగియడంతో సమీక్షలు

- నాయకులు, కార్యకర్తలతో సమావేశాలు
- తమకు 30 వేల మెజారిటీ ఖాయమంటున్న గంటా వర్గం
- అదే మెజారిటీ తమకు వస్తుందంటున్న ముత్తంశెట్టి
- 'తూర్పు'లో గెలుపుపై ఇరువురు అభ్యర్థుల్లోనూ ధీమా
- 30 వేల మెజారిటీ వస్తుందంటున్న 'నార్త్' కూటమి అభ్యర్థి విష్ణుకుమార్‌రాజు
- తనకు లక్షకుపైగా ఓట్లు వస్తాయంటున్న వైసీపీ అభ్యర్థి కేకే రాజు
- పార్టీ కేడర్‌కు గణబాబు విందు
- విజయంపై ఆడారి ఆనంద్ విశ్వాసం
- మంచి మెజారిటీ వస్తుందంటున్న గాజువాక టీడీపీ అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు
- 30 వేల నుంచి 40 వేల మెజారిటీ: 'సౌత్' కూటమి అభ్యర్థి వంశీకృష్ణ
- బీచ్‌లో ఫ్యామిలీతో శ్రీభరత్ రిలాక్స్



ఓటింగ్ తీరుపై విశ్లేషిస్తున్న భీమిలి అసెంబ్లీ టీడీపీ అభ్యర్థి గంటా శ్రీనివాసరావు

(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)

పోలింగ్ ముగిసింది. ఓటింగ్ శాతం కాసింత పెరిగింది. ఇది ఎవరికి లాభం?, ఏ పార్టీకి ఎన్ని ఓట్లు వస్తాయి?, ఏ అభ్యర్థి ఎంత మెజారిటీతో గెలుస్తారు?...ఇప్పుడు ఎక్కడ చూసినా ఇవే చర్చలు. దాదాపు మూడు నెలల నుంచి అభ్యర్థులు కూడా విశ్రాంతి లేకుండా పార్టీ కార్యక్రమాలు, ప్రచారాల్లో మునిగిపోయారు. రాత్రి, పగలు తేడా లేకుండా కేడర్‌తో కలిసి పనిచేశారు. సోమవారం రాత్రి 12 గంటల తరువాత కంటి నిండా కునుకు తీశారు. మళ్లీ మంగళవారం ఉదయం నుంచి చాలామంది పార్టీ కేడర్‌తో కూర్చొని గెలుపు, ఓటములపై సమీక్షలు ప్రారంభించారు. మండలం, గ్రామం, వార్డుల వారీగా పోలింగ్ ఎలా జరిగింది?, ఎక్కడ పార్టీకి ఎక్కువ ఓట్లు పడ్డాయి?...అనే అంశాలపై నాయకులు, కార్యకర్తల నుంచి సమాచారం అడిగి తెలుసుకున్నారు. మొత్తంగా చూసుకుంటే ఎవరికి విజయం దక్కుతుంది?, ఎంత మెజారిటీ వస్తుంది? అనే అం శాలపై ప్రతి ఒక్కరూ లెక్కలు వేసుకున్నారు. కొందరు తమదే విజయమన్న ధీమాతో ఉన్నారు.

విశాఖపట్నం టీడీపీ ఎంపీ అభ్యర్థి ఎం.శ్రీభరత్ కుటుంబంతో కలిసి ఆర్కే బీచ్‌కు వెళ్లి సేదతీరారు. వైసీపీ తరపున పోటీ చేసిన బొత్స ఝాన్సీలక్ష్మి భర్త సత్యనారాయణతో కలిసి పార్టీ సమావేశంలో పాల్గొన్నారు. గెలుస్తామనే విశ్వాసం వ్యక్తంచేశారు.

భీమిలి నియోజకవర్గంలో ప్రధాన అభ్యర్థులు ఇద్దరు ఎవరి పార్టీ కార్యాలయంలో వారు మండల, గ్రామ, వార్డు నాయకులతో సమావేశమయ్యారు. ఆయా ప్రాంతాల వారీగా ఎంత మెజారిటీ వస్తుందో గంటా శ్రీనివాసరావు స్వయంగా రాసుకున్నారు. వేయి ఓట్ల మెజారిటీ వస్తుందని నాయకులు చెబితే...అందులో సగమే 500గా రాసుకున్నారు. అలా చూసుకుంటే 30 వేల ఓట్ల మెజారిటీతో గెలుస్తామని ఆయన అనుచరులు తెలిపారు. ఇక వైసీపీ అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాసరావు కూడా పార్టీ కార్యాలయంలో అందరితో సమావేశమై సమీక్షించుకున్నారు. తనకు 30 వేల ఓట్ల మెజారిటీ వస్తుందని తెలిపారు. తూర్పు నియోజకవర్గంలో టీడీపీ అభ్యర్థి వెలగపూడి రామకృష్ణబాబు, వైసీపీ అభ్యర్థి ఎంవీవీ సత్యనారాయణ ఇద్దరూ పోటాపోటీగా ప్రచారం చేశారు. ఓటర్లను ఆకట్టుకోవడంలో కూడా పోటీ పడ్డారు. ఓటింగ్ కూడా బాగానే చేయించుకున్నారు. వెలగపూడి నాలుగోసారి విజయం ఖాయమని చెబుతుండగా, ఆయన వర్గీయులు మంచి మెజారిటీ వస్తుందంటున్నారు. ఇకపోతే వ్యాపారాలన్నీ ... మిగతా 6వ పేజీలో



ఏయూలోని స్ట్రాంగ్‌రూమ్ వద్ద రిజిస్టర్‌లో సంతకం చేస్తున్న సీపీ రవిశంకర్ అయ్యన్నార్

స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద అప్రమత్తంగా ఉండాలి

- సిబ్బందికి నగర పోలీస్ కమిషనర్ రవిశంకర్ అయ్యన్నార్ ఆదేశాలు

విశాఖపట్నం, మే 14 (ఆంధ్రజ్యోతి):

బ్యాలెట్ బాక్సులను భద్రపరిచిన స్ట్రాంగ్‌రూమ్‌ల వద్ద నిరంతరం అప్రమత్తంగా వ్యవహరించాలని పోలీస్ అధికారులు, సిబ్బందిని సీపీ రవిశంకర్ అయ్యన్నార్ ఆదేశించారు. పోలింగ్ అనంతరం సీల్ వేసిన బ్యాలెట్ బాక్స్‌లను ఏయూలోని ఇంజనీరింగ్ కాలేజీలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్‌రూమ్‌లో భద్రపరిచారు. మంగళవారం ఉదయం స్ట్రాంగ్‌రూమ్‌లను సీపీ పరిశీలించారు. అక్కడ ఏర్పాట్లు, విధి నిర్వహణలో ఉన్న సిబ్బందికి ఏర్పాటుచేసిన మౌలిక వసతులు, స్ట్రాంగ్‌రూమ్‌ల పరిసర ప్రాంతాలను పరిశీలించారు. ఓట్ల లెక్కింపు పూర్తయ్యేంత వరకూ అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలని సిబ్బందికి సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం లేకుండా అధికారులు తరచూ ఆకస్మికంగా స్ట్రాంగ్‌రూమ్‌లను తనిఖీ చేసి, సిబ్బందిని అప్రమత్తం చేయాలని అధికారులను ఆదేశించారు.

ఈవీఎంల స్ట్రాంగ్ రూమ్‌లకు సీల్

ఏయూ ఇంజనీరింగ్ కాలేజీలో ఏర్పాటుచేసిన స్ట్రాంగ్ రూమ్‌లలో ఈవీఎంలను భద్రపరిచి మంగళవారం సీల్ చేశారు. జిల్లా కలెక్టర్ ఎ.మల్లికార్జునతోపాటు ఎన్నికల సాధారణ పరిశీలకులు అమిత్‌శర్మ, ఇతర అధికారులు, అభ్యర్థుల సమక్షంలో ఈ ప్రక్రియ పూర్తయింది.

పోలింగ్ నిర్వహణలో వైఫల్యం

- ఈసారి ఓటు వేసేందుకు దేశ, విదేశాల నుంచి రాక
- అయినప్పటికీ జిల్లాలో ఊహించిన స్థాయిలో పెరగని పోలింగ్ శాతం
- బూత్‌ల ఏర్పాటులో అమలు కాని రేషనలైజేషన్
- కొన్నిచోట్ల తక్కువ మంది, మరికొన్నిచోట్ల ఎక్కువ మంది ఓటర్లు
- ప్రక్రియ వేగవంతంపై దృష్టిపెట్టని సిబ్బంది
- గంటలకొద్దీ క్యూలో నిల్చోవాల్సిన పరిస్థితి
- దాంతో వెనుతిరిగిన వేలాది మంది...?

(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)

రాష్ట్రంలో అతిపెద్ద నగరం విశాఖపట్నం. ఇక్కడ ఏమి జరిగినా విశేషమే. విద్యావంతులు అధికం. అటువంటి జిల్లాలో ఓటింగ్ శాతం భారీగా పెరగాలి. ఈసారి ఓట్లు వేసి, తాము ఎవరి వైపు ఉన్నామో చాటాలని విశాఖ ప్రజలు ఉపాధి రీత్యా దూరప్రాంతాల్లో ఉన్నా సెలవు పెట్టి మరీ వచ్చారు. విదేశాల నుంచి, ఇతర రాష్ట్రాల నుంచి దిగిపోయారు. యువత ఉత్సాహంగా ఓటింగ్‌లో పాల్గొంది. వృద్ధులు, దివ్యాంగులు సైతం ఆరోగ్యం సహకరించకపోయినా పోలింగ్ కేంద్రాలకు వచ్చారు. అయినా పెద్దగా ఓటింగ్ శాతం పెరగలేదు. కనీసం 75 శాతం దాటుతుందని అంతా భావించారు. రాత్రి 12 గంటలు దాటినా కొన్నిచోట్ల ఇంకా పోలింగ్ కొనసాగింది. మరి ఓటింగ్ శాతం ఊహించిన స్థాయిలో ఎందుకు పెరగలేదని ఆరా తీస్తే...అనేక లోపాలు కనిపిస్తున్నాయి.



ఎండలోనే ఓటు వేసేందుకు నిల్చున్న మహిళలు (ఫైల్ ఫొటో)

జిల్లా అధికారులు పోలింగ్ వరకూ ఏర్పాట్లు చేసినా, వచ్చిన వారికి వీలైనంత వేగంగా ఓటు వేసేందుకు అవకాశం కల్పించాలనే విషయాన్ని ప్రధాన అంశంగా తీసుకోలేదు. విశాఖ నగరంలో ఓటు వేయడానికి అత్యధికంగా నాలుగున్నర గంటల సమయం పట్టింది. ఉదయం ఏడు గంటలకు పోలింగ్ కేంద్రాలకు వెళ్లిన వారు మాత్రమే కాస్త తక్కువ వ్యవధిలో ఓటు వేసి బయటకు వచ్చారు. ఎనిమిది గంటల తరువాత వెళ్లిన వారికి అధమంగా రెండు గంటల సమయం పట్టింది. తీవ్రమైన ఉక్కపోత, కొన్నిచోట్ల నీడ లేని దుస్థితి, తాగడానికి మంచినీరు, అత్యవసరం అయినప్పుడు ... మిగతా 6వ పేజీలో

నగదు పంపిణీలో చేతివాటం



- ఓటర్లకు పంచేందుకు ఇచ్చిన డబ్బుల్లో కొంత మేర దిగువ స్థాయిలో నొక్కేశారని వైసీపీ అభ్యర్థుల్లో పలువురు అసంతృప్తి
- అవి ఓటర్లకు చేరితే ఓట్లు మరింత పెరిగేవని ఆవేదన
- ఓటింగ్ సరళిపై నాయకులు, కార్యకర్తలతో సమీక్షలు

(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)

సార్వత్రిక ఎన్నికల్లో కీలక ఘట్టం ముగిసింది. సోమవారం జరిగిన పోలింగ్ సరళిపై అన్ని రాజకీయ పార్టీల నేతలు సమీక్షల్లో నిమగ్నమయ్యాయి. కాగా వైసీపీ నుంచి పోటీ చేసిన పలువురు అభ్యర్థులు మాత్రం నగదు పంపిణీ సక్రమంగా జరగలేదనే అభిప్రాయాన్ని వ్యక్తంచేసినట్టు ఆ పార్టీ నేతలు చెబుతుండడం ఆసక్తి రేపుతోంది. ప్రతి ఓటుకు డబ్బులు పంపించినప్పటికీ వార్డు, బూత్ స్థాయిలో కీలకంగా వ్యవహరించిన నాయకులు, కార్యకర్తలు కొందరు ఓటర్లకు అందజేయకుండా చేతివాటం ప్రదర్శించినట్టు అనుమానం వ్యక్తంచేసినట్టు ప్రచారం జరుగుతోంది.

ఎన్నికల్లో విజయం సాధించడమే లక్ష్యంగా ప్రధాన రాజకీయ పార్టీలన్నీ అన్ని రకాల అస్త్రాలను ప్రయోగించాయి. ముఖ్యంగా ఓటర్లను ప్రలోభపెట్టేందుకు వైసీపీ నేతలు మాత్రం భారీగా డబ్బు ఖర్చు చేశారు. కూటమి అభ్యర్థులు ఓటుకు రూ.వెయ్యి వరకూ పంపిణీ చేస్తే, వైసీపీ అభ్యర్థులు మాత్రం రూ.1,500 నుంచి రూ.5,000 వరకూ ఓటర్లకు పంపిణీ చేశారు. కొన్ని నియోజకవర్గాల్లో ఎన్నికలకు నెల రోజులు ముందు నుంచే చీరలు, రూ.వెయ్యి విలువ చేసే కూపన్లు పంపిణీ చేశారు. పోలింగ్ జరగడానికి రెండు రోజులు ముందు తిరిగి ఓటుకు రూ.ఐదు వేలు వరకూ పంచారు.

సోమవారం పోలింగ్ ముగియడంతో వైసీపీ అభ్యర్థులు పలువురు నియోజకవర్గంలోని తమ పార్టీ నాయకులు, ద్వితీయశ్రేణి నాయకులు, కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులతో సమీక్షలు నిర్వహించారు. బూత్‌ల వారీగా మొత్తం ఓట్లు, పోలైన ఓట్లు, వాటిలో తమకు వచ్చే ఓట్లు వంటి వివరాలపై ఆరా తీశారు. ఓటుకు ఇంత అని చెప్పి పంచిపెట్టేందుకు వార్డు, బూత్ స్థాయి నాయకులకు డబ్బులు పంపించామని, అయితే కొంతమంది మాత్రం వాటిని వారికి చేరవేయలేదనే అభిప్రాయాన్ని కొందరు అభ్యర్థులు వ్యక్తంచేసినట్టు ఆ పార్టీకి చెందిన నేతలు చెబుతున్నారు. వైసీపీ నుంచి పోటీ చేసిన ప్రతి అభ్యర్థి రూ.20 కోట్ల నుంచి రూ.50 కోట్లు వరకూ ఖర్చు చేసినట్టు ప్రచారం జరుగుతోంది. ప్రతి బూత్‌లోనూ ఇంతశాతం ఓట్లు పోలవుతాయంటూ...ఆ మేరకు డబ్బులు తీసుకువెళ్లారని, అయితే కొందరు సరైన ప్రణాళిక లేక ఓటర్లకు చేరవేయడంలో విఫలమైతే, మరికొందరు మాత్రం కావాలనే కొంతమంది ఓటర్లకు ఇవ్వకుండా నొక్కేశారని లోక్‌సభ నియోజకవర్గ పరిధిలోని ఒక అసెంబ్లీ సెగ్మెంట్ అభ్యర్థి బహిరంగంగానే అసంతృప్తి వ్యక్తంచేసినట్టు తెలిసింది. మరికొన్ని నియోజకవర్గాల్లో ఓటుకు ... మిగతా 6వ పేజీలో

ఆంధ్రజ్యోతి

ఆంధ్రజ్యోతి దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు,

9985411639

ఆంధ్రజ్యోతి దినపత్రిక చందాదారులుగా చేరాలన్నా పత్రిక సరఫరాలో ఎలాంటి సమస్యలు ఉన్నా ఈ నెంబరుకు సంప్రదించగలరు.

9985411029

ఎవరు గెలిచినా మీదే గెలుపు

జిల్లా స్థాయి కూపన్ నెం.5

పాఠకుని పూర్తి పేరు : ....

దోరు నెంబరు : .... వీధి పేరు : ....

గ్రామం/పట్టణం : .... మండలం : ....

జిల్లా : .... పోస్టల్ పిన్‌కోడ్ : .... ఫోన్ నెం. ....

విశాఖపట్నం ఉమ్మడి జిల్లాలోని ఒకొక్క అసెంబ్లీ స్థానంలో ఎవరు గెలుస్తారు అనేది, మీరు ఊహించిన అభ్యర్థి ఎదురుగా గడిలో టిక్ ✔ మార్క్ చేయండి.

నియోజకవర్గం పేరు	NDA కూటమి	YSRCP	కాంగ్రెస్	ఇతరులు
1. భీమిలి				
2. విశాఖ తూర్పు				
3. విశాఖ పశ్చిమ				
4. విశాఖ ఉత్తరం				
5. విశాఖ దక్షిణం				
6. గాజువాక				
7. పెందుర్తి				
8. అనకాపల్లి				
9. యలమంచిలి				
10. పాయకరావుపేట				
11. నర్సీపట్నం				
12. చోడవరం				
13. మాడుగుల				
14. పాడేరు				
15. అరకు				
మొత్తం :				

కూపన్ పూర్తి చేసి వెంటనే ఈ దిగువ అడ్రస్‌కు పోస్టు ద్వారా గానీ, పర్సనల్‌గా గానీ పంపే ఏర్పాటు చేయండి

ఆంధ్రజ్యోతి కార్యాలయం : పోర్టు హాస్పిటల్ ఎదురుగా, ఎన్.హెచ్.16, అక్కయ్యపాలెం, విశాఖపట్నం-530016.

*షరతులు వర్తిస్తాయి


పోలింగ్ సరళిపై అభ్యర్థుల ఆరా!

గత నెల రోజులుగా బిజీబిజీగా గడిపిన నాయకులు పోలింగ్ ముగిసిన అనంతరం మరింత బిజీగా గడిపారు. కొంతమంది కుటుంబసభ్యులతో సరదాగా గడపగా, మరికొందరు పోలింగ్ సరళిపై ఆరాతీస్తూ కనిపించారు. ప్రధాన పార్టీల అభ్యర్థులు మంగళవారం ఎలా గడిపారనే అంశంపై 'ఆంధ్రజ్యోతి' దృష్టి సారించింది. ఎక్కువమంది నాయకులు, కార్యకర్తలతో సమావేశమై ఓటింగ్ జరిగిన తీరును తెలుసుకున్నారు. ఎక్కడెక్కడ ఏ స్థాయిలో తమకు ఓట్లు పడ్డాయి, ఎక్కడ విఫలమయ్యామో చర్చించుకోవడం కనిపించింది. - ఆంధ్రజ్యోతి, విశాఖపట్నం


ఓటింగ్ లెక్కల్లో బీజేపీ ఉత్తర కూటమి అభ్యర్థి విష్ణుకుమార్‌రాజు


కుటుంబ సభ్యులతో దక్షిణ కూటమి అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస్


పార్టీ నాయకులతో సమావేశమైన పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు


బీచ్‌లో కుటుంబసభ్యులతో సరదాగా గడుపుతున్న ఎంపీ కూటమి అభ్యర్థి శ్రీభరత్


భీమిలి పార్టీ కార్యాలయంలో నేతలతో వైసీపీ అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాసరావు


పార్టీ కార్యాలయంలో నేతలతో ఉత్తర వైసీపీ అభ్యర్థి కేకే రాజు


వైసీపీ నాయకులతో సమావేశమైన వైసీపీ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ

ముగిసిన ఫ్రెండ్స్ టీ20 క్రికెట్ లీగ్ టోర్నీ



విన్నర్స్ టీమ్ సోనా సూపర్ కింగ్స్

విశాఖపట్నం (స్పోర్ట్స్), మే 14: వాల్తేరు రైల్వే స్టేడియంలో జరిగిన ఫ్రెండ్స్ టీ20 క్రికెట్ లీగ్ టోర్నీలో సోనా సూపర్ కింగ్స్ చాంపియన్స్ ట్రోఫీని కైవసం చేసుకోగా దయారామ్ రాయల్స్ రన్నరప్‌గా నిలిచింది. టోర్నీ ముగింపు కార్యక్రమానికి నవయుగ కనస్ట్రక్షన్స్ విజయ్ కుమార్, నాగేశ్వరరావు ముఖ్య అతిథు లుగా హాజరై విన్నర్స్‌కు రూ.లక్ష 50 వేలు నగదు బహుమతితోపాటు చాంపియన్ ట్రోఫీని అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ షట్లర్ లింగేశ్వరరావు, నిర్వాహకులు కరణ్ తదితరులు పాల్గొన్నారు.

సీబీఎస్ఈ ఫలితాల్లో శ్రీ ప్రకాష్ విద్యార్థుల ప్రతిభ


అధిక మార్కులు సాధించిన విద్యార్థులతో అధ్యాపకులు

సీతమ్మధార, మే 14: సీబీఎస్ఈ పదవ, పన్నెండవ తరగతుల పరీక్షల్లో నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించి విశాఖ శ్రీ ప్రకాష్ విద్యానికేతన్ విద్యార్థులు మరోసారి సత్తాచాటారు. పదో తరగతిలో 255 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా రుతల సాయి అభిరాం (484/500), ఎస్.అర్పియా (484/500) ఆడారి హరి ప్రియ (483/500), నైతిక్ జైన్ (483/500), మండ లక్ష్మి సంహిత (481/500), షేక్ అర్సియా (481/500), మార్కులు సాధించారు. 62 మంది విద్యార్థులు 90 శాతం పైగా మార్కులు సాధించారు. పన్నెండో తరగతిలో 44 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా పైలా విజయ్ కుమార్ (459), దవల సుబ్రహ్మణ్య ఆదిత్య (458), తంగుడు గణేష్ (452), బి.సత్యశ్రీ అని రుధ్ (440), ఎం.సోహన్ నాయుడు (448) మార్కులు సాధించారు. ఐదుగురు 90 శాతంపైగా మార్కులు సా ధించారు. విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ చిట్టూరి వాసుప్రకాష్ అభినందించారు.

కలెక్టరేట్ ఉద్యోగికి సన్మానం

మహారాణిపేట, మే 14: కేజీహెచ్‌లో ఉద్యోగం చేస్తున్న నీలాపు శ్రీనివాసరావుకు ఇంటర్‌నేషనల్ గ్లోబల్ పీస్ యూనివర్శిటీ ఆయన చేసిన సేవలకు గాను ఢిల్లీలో డాక్టరేట్ ప్రదానం చేశారు. ఈసందర్భంగా మంగళవారం ఆయనకు కేజీహెచ్‌లో సీఎస్ఆర్ఎంవో డాక్టర్ లక్ష్మీతులసి ఆధ్వర్యంలో ఉద్యోగులు, అధికారులు సన్మానించారు. తమ తోటి ఉద్యోగికి డాక్టరేట్ రావటం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో శ్రీనివాసరావు, ఉ ద్యోగులు గోవిందరావు, ఏ రామారావు, వీ లక్షణ, పార్వతి, బేగం తదితరులు పాల్గొన్నారు.

జనసేనలో పలువురి చేరిక

అక్కయ్యపాలెం, మే 14: గ్రేటర్ 44వ వార్డుకు చెందిన పలువురు యువకులు జనసేన పార్టీలో చేరారు. జనసేన నాయకుడు గొంటు మోహన్‌రావు ఆధ్వర్యంలో ఈయువకులకు పార్టీ ఉత్తర నియోజకవర్గ ఇన్‌చార్జిపసుపులేటి ఉషాకిరణ్ కండువాలు వేసి ఆహ్వానించారు.

నార్త్‌లో 64.63 శాతం పోలింగ్

» మొత్తం 2,85,789 ఓట్లు.. పోలయినవి.. 1,84,703

» మహిళా ఓటర్లు అధిక శాతం నమోదు

సీతమ్మధార, మే 14: సార్వత్రిక ఎన్నికల్లో ఉత్తర నియోజకవర్గం పరిధిలో గత సారి కంటే ఈసారి ఓటింగ్ శాతం పెరిగింది. గతంలో 2019లో 82 శాతం ఓటింగ్ కాగా, ఈసారి ఎన్నికల్లో 64.63 శాతం నమోదైంది. ఉత్తర నియోజకవర్గంలో మొత్తం 275 పోలింగ్ బూతులు, మొత్తం ఓటర్లు 2,85,789 ఉండగా, అందులో 1,84,703 మంది ఓట్లు వేసి ఓటు హక్కును వినియోగించుకున్నట్లు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ డి.అఖిల తెలిపారు. ఇందులో మహిళలు 4వేల మంది అధికంగా ఉన్నారు. మహిళలు 94,566 మంది, పురుషులు.. 90,124 ఓటు వేశారు. ఓటింగ్ ప్రక్రియ ఉత్తరంలో ప్రశాంతంగా జరిగిందని, 275 పోలింగ్‌బూత్‌లో మాత్రమే ఓటర్లు అధి కం గా వచ్చి ఎన్నికల నియమావళి సమ యానికి మించి ఓట్లు వేసినట్లు ఆర్‌ఓ తెలిపారు.


ఎన్నికల రిటర్నింగ్ అధికారి అఖిల

దక్షిణ నియోజకర్గంలో 63.04

మహారాణిపేట, మే 15: దక్షిణ నియోజకర్గంలో మొత్తం ఓట్లతో 2,16, 270 ఓట్లలో 1. 37,474 ఓట్లు పోలయ్యాయి. 63.04 శాతం ఓటింగ్ నమోదైంది. మహిళలు 71, 209, పురుషులు 66, 260 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు.

కూటమి విజయం ఖాయం

» టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహ్మద్ నజీర్

మహారాణిపేట, మే 14: యువత పెద్ద ఎత్తున ఓటింగ్‌లో పాల్గొనడం, ప్రజలు అధిక సంఖ్యలో పోలింగ్ కేంద్రాలకు తరలిరావడం తదతర పరిణా మాలు ఎన్నికల్లో తెలుగుదేశం, బీజేపీ, జనసేన కూటమి విజయాన్ని సూచిస్తున్నాయని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహ్మద్ నజీర్ అ న్నారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. కూటమి కి రాష్ట్రంలో సుమారు 125 నుంచి 140 అసెంబ్లీ సీట్లు, 20 నుంచి 23 పార్ల మెంట్ స్థానాల్లో అద్భుత విజయం సాధించే వీలున్నట్లు వివిధ ప్రాంతాలను నుంచి వస్తున్న సమాచారం బట్టి తెలుస్తోందని అన్నారు. వివిద రాష్ట్రాలు, విదేశాల నుంచి లక్షలాది ప్రజలు తరలివచ్చి కూటమిని ఆశీర్వదించారన్నారు. ఐదేళ్లగా రాష్ట్రంలో అస్తవ్యస్త పాలనతో విసిగి పోయిన ప్రజలు కూటమి పాలన వైపు మొగ్గు చూపారన్నారు. భారీ సంఖ్యలో ఓటర్లు ఓటింగ్‌కు తరలిరావటం అభినందనీయమని, వారందరికి కృతజ్ఞతలు తెలిపారు. వార్ వన్‌సైడ్‌గా కూటమిదే ఈసందర్భంగా నజీర్ విజయమని పునరుద్ఘాటించారు.

టీడీపీ, జనసేన శ్రేణుల్లో జోష్...

జగదాంబ కూడలి: దక్షిణ నియోజకవర్గంలో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస్ గెలుపు ఖాయమని ఆ పార్టీల శ్రేణులు ఆశాభావం వ్యక్తంచేశాయి. సోమవారం టర్నర్ చౌల్ట్రీ మెయిన్ రోడ్డు వద్ద స్థానిక 30 వార్డుకు చెందిన మాజీ కార్పొరేటర్, టీడీపీ నాయకురాలు పోలిపిల్లి జ్యోతి, వార్డు నాయకులు, మహిళలు రోడ్డుపైకి వచ్చి ప్రజానీకానికి కృతజ్ఞతలు తెలిపారు. కూటమి గెలుపు కోసం ఓటేసిందుకు వారికి అభినందనలు తెలిపారు. దక్షిణంలో వైసీపీ ఆరాచకానికి ప్రజలు చరమగీతం పాడారంటూ అభిప్రాయం వ్యక్తం చేశారు. జగదాంబ జంక్షన్ నుంచి వన్‌టౌన్ పాతపోస్టాఫీసు వరకు విస్తరించి ఉన్న అన్ని వార్డులో కూటమి అభ్యర్థికి భారీ మోజార్టీ వస్తుందని మాజీ కార్పొరేటర్, టీడీపీ మహిళా ఎస్సీ నాయకురాలు జ్యోతి అభిప్రాయపడ్డారు. వంశీకృష్ణను కలసి వార్డుల విశ్లేషణ ఇవ్వనున్నట్లు వె ల్లడించారు. ఈకార్యక్రమంలో వార్డు ప్రతినిధులు పాల్గొన్నారు.

టౌన్‌కొత్తరోడ్డు వద్ద కూలిన కల్వర్టు శ్లాబ్ నిర్మాణం

» రోడ్డుపై ప్రవహించిన మురుగునీరు

జగదాంబ కూడలి, మే 14: రోడ్డు విస్తరణలో భాగంగా టౌన్ కొత్తరోడ్డు వద్ద కాలువలపై నిర్మిస్తున్న కల్వర్ట్ శ్లాబ్ కుప్పకూలింది. సోమవారం రాత్రి కురిసిన వర్షంతో టర్నర్ చౌల్ట్రీ నుంచి పూర్ణామార్కెట్ వరకు గల కాలువలు, ఇతర ఎగువ ప్రాంతాల నుంచి నీరు కొ ట్టు వచ్చింది. దీంతో టౌన్ కొత్తరోడ్డునుంచి కురుపాం మార్కెట్ వరకు నిర్మాణంలోని శ్లాబ్ కల్వర్టులు పలుచోట్ల దెబ్బ తిన్నాయి. నిర్మాణంలో కొంతమేర కొట్టుకుపోయింది. దీంతో టౌన్‌కొత్త రోడ్డు కో-ఆపరేటివ్ బ్యాంక్ వ ద్ద నిర్మాణ పనులకు ఇబ్బందులు తలెత్తాయి. రహదారులు జలమయంగామారాయి. వర్షం నీటితోపాటు కాలువలో మురుగు కలిపోయి ప్రవహించడంతో స్థానికులు అవస్థలు ఎదుర్కొన్నారు. వాచ్‌హౌస్ నుంచి పూ ర్ణామార్కెట్ వరకు నిర్మించిన కల్వర్ట్‌లు పూర్తికావడంతో కాలువల్లోకి మురుగు నీటిని జీవీఎంసీ ఇంజనీరింగ్ విభాగం పంపింది. అలాగే, ఏవీఎన్ కాలేజీ మెయిన్ రోడ్డునుంచి టౌన్‌కొత్త రోడ్డు పాత పోస్టాఫీసు వరకు చేపడుతున్న కల్వర్ట్ నిర్మాణ పనుల్లో జాప్యంతోనే ఈ దుస్థితి నెలకొన్నట్టు పరిసర వాసులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. అయితే,నాణ్యతాలోపం తో నిర్మించిన గట్లు దెబ్బతిన్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి.


సోమవారం రాత్రి కురిసిన వర్షంతో కూలిన డ్రైనేజీ పలకలు

పోలింగ్ నిర్వహణలో వైఫల్యం

... 5వ పేజీ తరువాయి

మహిళలు వినియోగించుకోవడానికి మరుగుదొడ్లు లేకపోవడంతో గంటల కొద్దీ ఓటర్లు ఇబ్బంది పడ్డారు.

సక్రమంగా అమలు కాని రేషనలైజేషన్

నియోజక వర్గాల్లో ఓటర్ల సంఖ్యను బట్టి పోలింగ్ కేంద్రాల సంఖ్య, వాటిలో ఎక్కడ, ఎంతమందికి అవకాశం కల్పించాలనే దానిపై అధికారులు సరైన నిర్ణయం తీసుకోలేకపోయారు. ఉదాహరణకు తూర్పు నియోజకవర్గంలో కృష్ణా కాలేజీనే తీసుకుంటే అక్కడ భారీ సంఖ్యలో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటుచేశారు. వాటికి ఓటర్ల కేటాయింపులో రేషనలైజేషన్ పాటించలేదు. ఒక కేంద్రానికి 500 మంది ఓటర్లను కేటాయిస్తే, పక్కనే ఉన్న మరో కేంద్రానికి 1,400కి పైగా ఓటర్లను కేటాయించారు. దాంతో కొన్ని పోలింగ్ కేంద్రాలు సాయంత్రం 4 గంటలకే ఖాళీ కాగా...పక్కనే ఉన్న కేంద్రాల్లో రాత్రి 9 గంటల వరకు పోలింగ్ జరుగుతూనే ఉంది. దీనిపైనే ఓటర్లు తీవ్ర నిరసన, అభ్యంతరం వ్యక్తంచేశారు. అత్యధిక ఓటర్లను కేటాయించిన పోలింగ్ కేంద్రాల వద్ద గంటలకొద్దీ జనాలు బారులుతీరి కనిపించారు. కొందరు క్యూలో నిల్చోలేక దండం పెట్టి వెనక్కి వెళ్లిపోయారు. పోలీసుల పర్యవేక్షణ సరిగ్గా లేకపోవడంతో ఆలస్యంగా వచ్చిన వారు మధ్యలో దూరిపోవడంతో గందరగోళం ఏర్పడింది. దీనిని నిరసిస్తూ మరికొందరు ఓట్లు వేయకుండానే వెళ్లిపోయారు. పోలింగ్ కేంద్రాలకు వచ్చిన వారితో పూర్తిగా ఓట్లు వేయించుకోవడంలో యంత్రాంగం విఫలమైంది.

ఎంపీ ఓటు వేసినప్పుడు ఆలస్యం

ప్రతిచోట ఎంపీ అభ్యర్థికి ఓటు వేసినప్పుడు బాగా ఆలస్యం జరిగింది. విశాఖ పార్లమెంటు బరిలో 33 మంది అభ్యర్థులు నిల్చొన్నారు. దాంతో అధికారులు మూడు ఓటింగ్ యంత్రాలను పెట్టాల్సి వచ్చింది. కాస్త అవగాహన కలిగినవారు రెండు, మూడు సెకండ్లలో ఓటు వేసేశారు. కానీ నిరక్షరాస్యులు, వృద్ధుల విషయంలోనే అధిక జాప్యం జరిగింది. మూడు ఈవీఎంలు ఒకటికి రెండుసార్లు చూడడం, ఆ తరువాత నిర్ణయం తీసుకొని బటన్ నొక్కడం వల్ల జాప్యం జరిగింది. ఎంపీ ఓటు వేయడానికే అత్యధికులు రెండు నిమిషాల సమయం తీసుకున్నారు. దాంతో పోలింగ్ ప్రక్రియ నత్తనడకన సాగింది. కొందరు ఆర్‌ఓలు చొరవ తీసుకొని త్వరత్వరగా ఓటర్లను బయటకు పంపించారు. మరికొందరు ఆర్‌ఓలు ఓటింగ్ ప్రక్రియ త్వరగా జరిపించాలనే దానిపై దృష్టిపెట్టలేదు. అన్ని నియోజకవర్గాల్లోను ఇలాంటి అధికారులు పెద్ద సంఖ్యలో ఉండడంతో కొంతమంది ఓటు హక్కు వినియోగించుకోకుండానే వెనక్కి వెళ్లిపోయారు.

గత ఎన్నికలతో పోల్చుకుంటే పెరిగిన చైతన్యం, భారీగా తరలివచ్చిన ఓటర్ల కారణంగా పోలింగ్ శాతం భారీగా పెరగాలి. కానీ అలా జరగలేదు. తొలిసారి పోలింగ్ కేంద్రాలకు వచ్చినవారు వెనక్కి వెళ్లిపోయారు. ఓటు వేయడానికి నాలుగు గంటలకు పైగా సమయం పట్టింది. భవిష్యత్తులోనైనా ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాల్సి ఉంది. ఇకపై జరిగే ఎన్నికలకు ఇంటి నుంచే ఓటు హక్కు వినియోగించుకునే సౌకర్యం కూడా అందుబాటులోకి తేవాలని అత్యధికులు కోరుతున్నారు. టెక్నాలజీ అందుబాటులో ఉండడం వల్ల ఇది సాధ్యపడుతుందని, ఎన్నికల నిర్వహణకు ఇన్ని వందల కోట్ల రూపాయల వ్యయం కూడా పెట్టాల్సిన అవసరం లేదని అంటున్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రభుత్వాలు ఆ దిశగా ఆలోచన చేయాల్సిన అవసరం ఉంది.

70.02% ఓటింగ్

... 5వ పేజీ తరువాయి

శాతం మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. గత ఎన్నికల్లో విశాఖ పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో 18,25,769 మందికి 12,28,070 (67.26 శాతం) మంది ఓటు హక్కు వినియోగించుకోగా ఈ పర్యాయం 3.85 శాతం ఓటింగ్ పెరిగింది.

2019 ఎన్నికలతో పోల్చితే...

జిల్లాల విభజన తరువాత విశాఖ జిల్లాలోని గల ఏడు అసెంబ్లీ స్థానాలు (భీమిలి, విశాఖ తూర్పు, విశాఖ దక్షిణ, విశాఖ ఉత్తర, విశాఖ పశ్చిమ, గాజువాక, పెందుర్తి..పాక్షికం) నియోజక వర్గాల్లో 20,12,373 మంది ఓటర్లు ఉన్నారు. ఈ ఏడు నియోజకవర్గాల్లో 2019 ఎన్నికల సమయంలో 18,81,678 మంది ఓటర్లు ఉన్నారు. అప్పుడు 66.24 శాతం ఓట్లు పోల్ కాగా ఈ పర్యాయం 70.02 శాతానికి పెరిగింది. గత ఎన్నికలతో పోల్చితే విశాఖ పశ్చిమ నియోజకవర్గంలో అత్యధికంగా 11.59 శాతం ఓటింగ్ పెరిగింది.

» గత ఎన్నికల్లో భీమిలి నియోజకవర్గంలో 73.9 శాతం ఓట్లు పోల్ కాగా ఈసారి 75.96 శాతం ఓటు హక్కు వినియోగించుకున్నారు. గత ఎన్నికతో పోల్చితే 2.06 శాతం ఓటింగ్ పెరిగింది. గత ఎన్నికలో విశాఖ తూర్పులో 64.93శాతం ఓటేయగా ఈసారి 68.64 శాతం పోలయ్యాయి. గతం కంటే 3.71 శాతం ఓటింగ్ పెరిగింది. దక్షిణ నియోజకవర్గంలో గత ఎన్నికల్లో 61.15 శాతంమంది ఓటు హక్కు వినియోగించుకోగా ఈసారి 63.42 శాతం ఓటేశారు. గత సారి కంటే 2.27 శాతం పెరిగింది. విశాఖ ఉత్తర నియోజకవర్గంలో 62.85 శాతం ఓటు వేయగా ఈసారి 64.63 శాతం ఓటు హక్కు వినియోగించుకున్నారు. గతసారి కంటే కేవలం 1.78 శాతమే పెరిగింది. పశ్చిమలో గత ఎన్నికల్లో 58.19 శాతం ఓటు వేయగా ఈ పర్యాయం 69.78 శాతం పోలింగ్ నమోదైంది. గతసారి కంటే 11.59 శాతం పెరిగింది. గాజువాక నియోజక వర్గంలో 2019 ఎన్నికల్లో 65.33 శాతం ఓటింగ్ నమోదు కాగా ఈ పర్యాయం 69.83 శాతం ఓటు వేశారు. గతసారి కంటే 4.5 శాతం పెరిగింది. అలాగే గత ఎన్నికల్లో పెందుర్తి నియోజకవర్గంలో 74.72 శాతం ఓటేయగా ఈ పర్యాయం 74.38 శాతం పోలింగ్ నమోదైంది. ఈ ఒక్క నియోజకవర్గంలో గత సారి కంటే 0.34 శాతం ఓటింగ్ తగ్గింది.

విశాఖ పార్లమెంటుకు 71.11 శాతం పోలింగ్

విశాఖ పార్లమెంటు నియోజకవర్గంలో 71.11 శాతం పోలింగ్ జరిగింది. మొత్తం 19,27303 మంది ఓటర్లు ఉండగా 13,70,484 మంది (71.11 శాతం) ఓటు హక్కు వినియోగించుకున్నారు. వీరిలో పురుషులు 948403 మందికి గాను 6,66,289 (70.25 శాతం) మంది, మహిళలు 9,78,785 కిగాను 7,04,154 (71.94శాతం), ఇతరులు 115కి 41 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు.

అంచనాల్లో అభ్యర్థులు

... 5వ పేజీ తరువాయి

పక్కనపెట్టి గత మూడు నెలలుగా ఎలా గెలవాలి? అనే అంశాలపైనే కసరత్తు చేసిన ఎంవీవీ వర్గం తాము తప్పకుండా గెలుస్తామని చెబుతున్నారు. పది వేల వరకు మెజారిటీ వచ్చే అవకాశం ఉంతెలిపారు. ఆయన తిరుమల వెళ్లినట్టు సమాచారం.

పశ్చిమ నియోజకవర్గంలో టీడీపీ అభ్యర్థి పెతకంశెట్టి గణబాబు విజయం తనదేనని ధీమాలో ఉన్నారు. మంగళవారం ఉదయం అంతా సమీక్షలు చేసుకొని సాయంత్రం నాయకులు, కార్యకర్తలు అందరినీ ఇంటికి పిలిపించుకొని కష్టపడి ఎన్నికల్లో పనిచేసిందుకు కతృజ్ఞతలు తెలిపి, వారికి విందు ఏర్పాటుచేశారు. వైసీపీ అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్ విజయంపై విశ్వాసంతో ఉన్నారు. తమకు కనీసం 20 వేల మెజారిటీ వస్తుందని ఆ పార్టీ వర్గీయులు చెబుతున్నారు.

విశాఖ ఉత్తర నియోజకవర్గంలో ఎవరికి వారే ధీమా వ్యక్తంచేస్తున్నారు. కూటమి అభ్యర్థి విష్ణకుమార్‌రాజు తనకు 30 వేల నుంచి 35 వేల ఓట్ల మెజారిటీ వస్తుందని నమ్మకం ఉందన్నారు. వైసీపీ అభ్యర్థి కేకే రాజు అయితే తాను ముందు నుంచి 1.1 లక్షల ఓట్లను సాధించాలనే టార్గెట్‌తో పనిచేశానని వివరించారు. నియోజకవర్గంలో 1.86 లక్షల ఓట్లు ఉండగా, వైసీపీకి లక్ష ఓట్లు దాటి తెచ్చుకోవాలని కష్టపడ్డామని, బూత్‌ల వారీగా సమీక్షించినప్పుడు లక్ష్యానికి చేరువలో ఉన్నామని తేలిందన్నారు.

విశాఖ దక్షిణ నియోజకవర్గంలో కూటమి తరఫున పోటీ చేసిన జనసేన అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస యాదవ్ 30 వేల నుంచి 40 వేల ఓట్ల మెజారిటీతో గెలుస్తానని విశ్వాసం వ్యక్తంచేశారు. విజయంపై ఎటువంటి అనుమానం లేదని, అందుకే చాలారోజుల తరువాత కుటుంబంతో కలిసి ఇంట్లోనే ఉన్నానన్నారు. వైసీపీ అభ్యర్థి వాసుపల్లి గణేశ్‌కుమార్ మూడోసారి కూడా గెలుస్తాననే నమ్మకంతో ఉన్నారు.

గాజువాకలో టీడీపీ అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు జిల్లాలో అందరి కంటే ఎక్కువ మెజారిటీతో గెలుస్తారని ప్రచారం జరుగుతోంది. అక్కడ పోలైన ప్రతి వంద ఓట్లలో 60-65 ఓట్లు ఆయనకే పడ్డాయనే ప్రచారం జరుగుతోంది. పల్లా శిబిరం కూడా అదే అంచనాలతో ఉంది. వైసీపీ అభ్యర్థి గుడివాడ అమర్‌నాథ్ వర్గం ఎక్కడా పెదవి విప్పడం లేదు.

పెందుర్తిలో కూటమి తరఫున పోటీ చేసిన జనసేన అభ్యర్థి పంచకర్ల రమేశ్‌బాబు విజయంపై చాలా ధీమాగా ఉన్నారు. వైసీపీ ప్రభుత్వంపైనా, అభ్యర్థిపైనా ఉన్న ప్రజా వ్యతిరేకతే తమకు ప్లస్ పాయింట్‌గా మారిందని, ఇంకా కూటమి ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలు ఎక్కువ ఓట్లు వచ్చేందుకు దోహదపడ్డాయన్నారు. మంచి మెజారిటీతో గెలుస్తామన్నారు. వైసీపీ అభ్యర్థి అదీప్‌రాజ్ వర్గం మెజారిటీ ముఖ్యం కాదని, గెలవడం ఖాయమనే విశ్వాసం వ్యక్తం చేస్తోంది.

నగదు పంపిణీలో చేతివాటం

... 5వ పేజీ తరువాయి

రూ.1,500 పంచాల్సిందిగా చెబితే రూ.1,000, రూ.వెయ్యి చొప్పున పంచాలని డబ్బులు చేతికి ఇస్తే రూ.750, 900 చొప్పున ఇచ్చి మిగతాది జేబులో వేసుకున్నారని మరికొందరు అభ్యర్థులు వ్యాఖ్యానించినట్టు సమాచారం. ఏదిఏమైనా పోలింగ్ తమకు అనుకూలంగానే జరిగిందని, తమ విజయం తథ్యమని అభ్యర్థులందరూ ధీమా వ్యక్తంచేయడం విశేషం. తాము ఓటర్ల కోసం ఇచ్చిన డబ్బు అందరికీ సరిగా అందినట్టయితే మరిన్ని ఓట్లు వచ్చేవని అభిప్రాయపడినట్టు సమాచారం.

టెన్త్ సప్లిమెంటరీ హాల్ టికెట్లు విడుదల

అమరావతి, మే 14 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 24 నుంచి జరిగే పదో తరగతి సప్లిమెంటరీ పరీక్షలకు హాల్‌టికెట్లను అందుబాటులోకి తెచ్చినట్లు ప్రభుత్వ పరీక్షల విభాగం డైరెక్టర్ డి.దేవానందరెడ్డి తెలిపారు. విద్యార్థులు బుధవారం నుంచి హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చని, హెచ్‌ఎంల లాగిన్ నుంచి కూడా హాల్ టికెట్లు పొందవచ్చని సూచించారు.

కనకమహాలక్ష్మికి అష్టదళ పద్మారాధన

జగదాంబ కూడలి, మే 14: వన్‌టౌన్‌లోని బురుజుపేట కనకమహాలక్ష్మి అమ్మవారికి అష్టదళ పద్మారాధన సేవలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ప్రత్యేకంగా 108 స్వర్ణ పుష్పాలతో అమ్మవారి ఆది విగ్రహం అలంకరించి అర్చకులు అష్టదళ పద్మారాధన సేవలను భక్తి శ్రద్ధలతో చేశారు. ఉభయదాతలకు అవకాశం కల్పించి వారి చేతుల మీదుగా పూజలు జరిపించారు. అమ్మవారి దర్శనం కోసం భక్తుల క్యూలు కట్టారు. ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు. ప్రతి మంగళవారం నిర్వహించే ఈ పూజల్లో పాల్గొన దలచిన భక్తులు ఆలయ అధికారులను సంప్రదించి టిక్కెట్ రుసుం చెల్లించి పాల్గొనవచ్చునని ఆలయ ఈవో శ్రీనివాసులు తెలిపారు.


స్వర్ణపుష్పాల అలంకరణలో కనకమహాలక్ష్మి అమ్మవారు

రైల్వే లైను పనులు తనిఖీ

విశాఖపట్నం, మే 14: వాల్తేరు డివిజన్ పరిధిలోని లక్ష్మీపూర్ రోడ్డు, సింగారం, టికిరి మధ్య 21.750 కి.మీ మేర జరుగుతున్న డబ్లింగ్ లైను నిర్మాణ పనులను డీఆర్‌ఎం సౌరభ్‌ప్రసాద్ మంగళవారం తనిఖీ చేశారు. డబ్లింగ్ లైను ప్రాజెక్టులో భాగంగా కొత్తగా వేసిన పట్టాలు, వంతెనలు, 25టీ యాక్సిస్ లోడ్‌కు అనుగుణంగా నిర్మించిన వంపులను పరిశీలించారు. అనంతరం నిర్వహించిన స్పీడ్‌ట్రయిల్ విజయవంతమై పూర్తిస్థాయిలో రైళ్ల రాకపోకలను అనుమతి లభించడంపై సంతృప్తి వ్యక్తం చేశారు. డ బ్లింగ్ ప్రాజెక్టులో భాగంగా స్టేషన్ యార్డుల వద్ద కొత్త క్రాస్ ఓవర్లు, హై లెవెల్ ప్లాట్‌ఫామ్‌లు, బ్రిడ్జిలు నిర్మించారు. ఈ పర్యటనలో చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఏజీ.శ్రీనివాస్, చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ ఎం.సన్యాసివాలా, చీఫ్ బ్రిడ్జి ఇంజనీర్ వీఎస్‌కే. రాజ్‌కుమార్, చీఫ్ ఇంజనీర్ కన్‌స్ట్రక్షన్స్ అశోక్‌కుమార్, ఏడీఆర్‌ఎం సుధీర్‌కుమార్ గుప్తా, డిప్యూటీ చీఫ్ ఇంజనీర్ విష్ణుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, KONDAPALLI HEMALATHA (Old Name), W/o. Kondapalli Sivateja, resident of 27-3-151, Road No.5, Srinagar, Official Col, Gajuwaka, Visakhapatnam. Change my name from KONDAPALLI HEMALATHA (Old Name) to MUKKA HEMALATHA (New Name). Hence forth I am being called as MUKKA HEMALATHA (New Name), W/o. Kondapalli Sivateja for all purposes.
AJV_192816

VEHICLES FOR SALE

★ AP39 TV 4053 MAHINDRA BOLERO PIK-UP FB PS 1.7T XL MODEL-2021; AP35 W 2476 ASHOK LEYLAND 3116IL 8x2 BSIII MODEL 2012; AP39 QZ 6126 HONDA ACTIVA 6G MODEL 2022; Kanakadurga Finance Ltd, Narsipatnam, Cont.: 9959802666
AJV_183373

For Advertisement Contact :
9963231176
9966165093

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లైయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

‘గాజువాక’లో రికార్డు స్థాయి పోలింగ్

70.89 శాతం పోలైన ఓట్లు

2019 ఎన్నికలతో పోల్చితే 6.69 శాతం ఎక్కువ

పెందుర్తి నియోజకవర్గంలో స్వల్పంగా తగ్గిన పోలింగ్ శాతం

గతఎన్నికలతో పోల్చితే .21శాతం తక్కువ



భరత్‌నగర్ 73వ పోలింగ్ బూత్ వద్ద సోమవారం రాత్రి పది గంటల సమయంలో క్యూలో ఉన్న ఓటర్లు

గాజువాక, మే 14: సార్వత్రిక ఎన్నికల్లో గాజువాక నియోజకవర్గంలో రికార్డు స్థాయి పోలింగ్ జరిగింది. నియోజకవర్గంలో మొత్తం 3,33,611 మంది ఓటర్లు ఉండగా, వీరిలో 2,36,524 మంది తమ హక్కును వినియోగించుకున్నారు. 2019 ఎన్నికల్లో గాజువాకలో 64.28 శాతం, 2014లో 64.98 శాతం పోలింగ్ నమోదవ్వగా ఈసారి 70.89 శాతం నమోదవ్వడం గమనార్హం. గతంతో పోల్చితే 6.69 శాతం ఎక్కువ. గాజువాకలోని పలు కేంద్రాల్లో సోమవారం అర్ధరాత్రి వరకు పోలింగ్ జరిగింది. దీంతో పోలింగ్ సిబ్బంది తెల్లవారుజామున ఆయా కేంద్రాల నుంచి ఎన్నికల సామగ్రిని స్ట్రాంగ్ రూమ్‌కు తరలించారు. గాజువాకలో ఎక్కడా ఎటువంటి సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రశాంతంగా పోలింగ్ ముగిసింది.

స్టీల్‌ప్లాంట్ టౌన్‌షిప్‌లో 54.35 శాతం..

ఉక్కుటౌన్‌షిప్: స్టీల్‌ప్లాంట్ టౌన్‌షిప్‌లోని తొమ్మిది పోలింగ్ బూత్‌లలో 7,755 ఓట్లకు గాను 4,215 పోలవ్వడంతో 54.35 శాతం నమోదయ్యింది. బూత్ నంబర్ 44లో 941 ఓట్లకు గాను 508, 45లో 919కు 539, 46లో 706కు 322, 47లో 655కు 315, 48లో 888కు 491, 49వ బూత్ నంబర్‌లో 797 ఓట్లకు 445 పోలయ్యాయి. అలాగే 50వ నంబర్ బూత్‌లో 1,101 ఓట్లకు 642, 51లో 907కు 486, బూత్ నంబర్ 52లో 841 ఓట్లకు గాను 467 పోలయ్యాయి.

79, 85 వార్డుల్లో..

అగనంపూడి: జీవీఎంసీ 79, 85వ వార్డుల పరిధి అగనంపూడి, ఉక్కు నిర్వాసిత కాలనీలు, పరిసర ప్రాంతాల్లో పోలింగ్ గత ఎన్నికల కంటే ఈసారి స్వల్పంగా పెరిగింది. 85వ వార్డు పరిధిలో 18 పోలింగ్ బూత్‌ల్లో 19,543 ఓటర్లకు గాను 14,776 మంది ఓటు హక్కును వినియోగించుకోవడంతో 76 శాతం పోలింగ్ నమోదైంది. గత ఎన్నికల కంటే అదనంగా పది శాతం ఓట్లు పోలయ్యాయి. 79వ వార్డు పరిధిలోని ఏడు పోలింగ్ బూత్‌ల్లో 9,258 ఓటర్లకు గాను 6,076 మంది ఓట్లు వేయడంతో 65.62 శాతం నమోదైంది. ఇక్కడ కూడా గత ఎన్నికల కంటే స్వల్పంగా ఓటింగ్ శాతం పెరిగింది. ఈ రెండు వార్డుల్లో ఉక్కు నిర్వాసితులు, ఫార్మాసిటీ నిర్వాసితులు అధికంగా ఉంటారు. ఈసారి దూర ప్రాంతాల్లో ఉన్నవారు సైతం ఓటింగ్‌లో పాల్గొనేందుకు రావడంతో పోలింగ్ శాతం పెరిగిందని స్థానికులు చెబుతున్నారు. ఈ కారణంగా రాత్రి తొమ్మిది గంటల వరకు ఫార్మాసిటీ, పెదమడక, కేఎస్ఎన్‌రెడ్డి నగర్, కొండయ్యవలస, దానబోయినపాలెంలోని పోలింగ్ కేంద్రాల్లో ఓటర్ల బారులుతీరి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

86, 87, 88 వార్డుల్లో..

కూర్మన్నపాలెం: గ్రేటర్ 86 వార్డు పరిధిలో 37 పోలింగ్ బూత్‌లకు 59.67 శాతం, 87వ వార్డు పరిధిలోని 19 పోలింగ్ బూత్‌లలో 61.78 శాతం, 88 వార్డు పరిధిలోని 11 పోలింగ్ బూత్‌లలో 54.27 శాతం ఓట్లు పోలయ్యాయని అధికారులు తెలిపారు. 86వ వార్డు భరత్‌నగర్ 73వ నంబర్ బూత్‌లో, 88వ వార్డు యాదవ జగ్గరాజుపేట బూత్‌లు 134, 135లలో, కాపు జగ్గరాజుపేట, పకీరుతఖ్యాలో బూత్ నంబర్ 132లో ఈవీఎంలు మొరాయించినందున సోమవారం రాత్రి పదిన్నర వరకు పోలింగ్ కొనసాగింది.

89, 91, 92 వార్డుల్లో పెరిగిన ఓటింగ్

గోపాలపట్నం: గత ఎన్నికలతో పోలిస్తే ఈసారి పశ్చిమ నియోజకవర్గ పరిధి గోపాలపట్నం పరిసరాల్లోని 89, 91, 92 వార్డుల్లో స్వల్పంగా ఓటింగ్ శాతం పెరిగింది. 89వ వార్డులోని 12 బూత్‌లలో 14,414 ఓట్లకు గాను 10,658 పోలవ్వడంతో 73 శాతం నమోదైంది. 91వ వార్డులోని 19 బూత్‌లలో 17,821 ఓట్లకు 13,322 పోలవ్వడంతో 74 శాతం నమోదైంది. అలాగే 92వ వార్డులోని 22 బూత్‌లలో 20,209 ఓట్లకు గాను 14,562 పోలవ్వడంతో 72 శాతం నమోదైంది. గత సార్వత్రిక ఎన్నికలతో పోలిస్తే ఈసారి నాలుగు శాతం ఓటింగ్ పెరిగింది.

పారిశ్రామిక ప్రాంతంలోని ఏడు వార్డుల్లో..

మల్కాపురం: పశ్చిమ నియోజకవర్గం పరిధిలోని పారిశ్రామిక ప్రాంతం (40, 58 నుంచి 63) వార్డుల్లో బూత్‌ల వారీగా పోలింగ్ వివరాలిలా ఉన్నాయి.

- 40వ వార్డులో 5,361 ఓట్లకు గాను 3,817 పోలవ్వడంతో 70.90 శాతం పోలింగ్ నమోదైంది. వార్డు పరిధిలోని 148వ నంబర్ బూత్‌లో 684 ఓట్లకు గాను 478 పోలయ్యాయి. 149వ నంబర్ బూత్‌లో 809 ఓట్లకు గాను 375 ఓట్లు, 150వ బూత్‌లో 896 ఓట్లకు 706, 151వ బూత్‌లో 1,033 ఓట్లకు 784, 152వ నంబర్ బూత్‌లో 817కు గాను 647 ఓట్లు, 153వ నంబర్ బూత్‌లో 1,152 ఓట్లకు గాను 827 ఓట్లు పోలయ్యాయి.
- 58వ వార్డులో 14,220 ఓట్లకు గాను 10,781 పోలవ్వడంతో 78.8 శాతం పోలింగ్ నమోదైంది. 73వ నంబర్ బూత్‌లో 896 ఓట్లకు గాను 752 పోలయ్యాయి. 74వ బూత్‌లో 1,366 ఓట్లకు 1,075, 75వ బూత్‌లో 1,180 ఓట్లకు 925, 76వ బూత్‌లో 1,072కు గాను 751 ఓట్లు, 76వ బూత్‌లో 1,072 ఓట్లకు 751, 97వ బూత్‌లో 860 ఓట్లకు 597, 98వ బూత్‌లో 934 ఓట్లకు 679, 98వ బూత్‌లో 934 ఓట్లకు గాను 679 పోలయ్యాయి. అలాగే 100వ నంబర్ బూత్‌లో 1,125 ఓట్లకు గాను 817, 101వ బూత్‌లో 916 ఓట్లకు గాను 724, 102వ బూత్‌లో 1,026 ఓట్లకు గాను 849, 103వ బూత్‌లో 998 ఓట్లకు గాను 772, 104వ బూత్‌లో 749 ఓట్లకు గాను 462, 105వ బూత్‌లో 665 ఓట్లకు 529, 107వ బూత్‌లో 1,339 ఓట్లకు 1,072, 108వ నంబర్ బూత్‌లో 1,094 ఓట్లకు గాను 777 పోలయ్యాయి.
- 59వ వార్డులో 14,220 ఓట్లకు గాను 10,781 ఓట్లు పోలవ్వడంతో 75.8 శాతం నమోదైంది. ఇక్కడి 73వ నంబర్ బూత్‌లో 896 ఓట్లకు గాను 752 ఓట్లు, 74వ బూత్‌లో 1,366 ఓట్లకు గాను 1,075, 75వ బూత్‌లో 1,180 ఓట్లకు 925, 76వ బూత్‌లో 1,072 ఓట్లకు గాను 751, 97వ బూత్‌లో 860 ఓట్లకు 597, 98వ బూత్‌లో 934 ఓట్లకు 679, 100వ బూత్‌లో 1,125 ఓట్లకు 817, 101వ బూత్‌లో 916 ఓట్లకు 724 ఓట్లు పోలయ్యాయి. అదేవిధంగా 102వ నంబర్ బూత్‌లో 1,026 ఓట్లకు గాను 849, 103వ బూత్‌లో 998 ఓట్లకు 772, 104వ బూత్‌లో 749కు గాను 462, 105వ బూత్‌లో 665 ఓట్లకు 529, 107వ బూత్‌లో 1,339 ఓట్లకు 1,072, 108వ బూత్‌లో 1,094 ఓట్లకు గాను 777 పోలయ్యాయి.
- 60వ వార్డులో 17,065 ఓట్లకు గాను 10,814 పోలవ్వడంతో 63.4 శాతం నమోదైంది. 89వ నంబర్ బూత్‌లో 1,211 ఓట్లకు గాను 795, 95వ బూత్‌లో 1,052 ఓట్లకు 724, 96వ బూత్‌లో 901 ఓట్లకు 642, 99వ బూత్‌లో 1,150కు 624, 106వ బూత్‌లో 1,432 ఓట్లకు 796, 109వ బూత్‌లో 878 ఓట్లకు 455, 110వ బూత్‌లో 985 ఓట్లకు 551, 111వ బూత్‌లో 754 ఓట్లకు 402, 111-ఏ బూత్‌లో 853కు 509, 112వ బూత్‌లో 1,184కు 707, 113వ బూత్‌లో 1,054కు 665, 114వ బూత్‌లో 1,378 ఓట్లకు గాను 901 పోలయ్యాయి. అలాగే 115వ నంబర్ బూత్‌లో 927 ఓట్లకు గాను 704, 116వ బూత్‌లో 818కు 589, 117వ బూత్‌లో 1,064కు 814, 122వ బూత్‌లో 1,424 ఓట్లకు 936 పోలయ్యాయి.
- 61వ వార్డులో 14,489 ఓట్లకు గాను 10,241 పోలవ్వడంతో 70.7 శాతం నమోదైంది. 118వ బూత్‌లో 744 ఓట్లకు గాను 543, 127వ బూత్‌లో 1,099కు 786, 128వ బూత్‌లో 885కు 659, 129వ బూత్‌లో 1,240కు 842, 131వ బూత్‌లో 750కు 597, 132వ బూత్‌లో 713కు 507, 133వ బూత్‌లో 925కు 742, 134వ బూత్‌లో 895కు 514, 135వ బూత్‌లో 1,164కు 757, 136వ బూత్‌లో 1,120కు 748, 137వ బూత్‌లో 1,024 ఓట్లకు గాను 721 ఓట్లు పోలయ్యాయి. అదేవిధంగా 138వ నంబర్ బూత్‌లో 1,181 ఓట్లకు గాను 795, 139వ బూత్‌లో 122కు 906, 140వ బూత్‌లో 838కు 598, 141వ బూత్‌లో 689కు 526 ఓట్లు పోలయ్యాయి.
- 62వ వార్డులో 14,509 ఓట్లకు గాను 10,244 పోలవ్వడంతో 70.6 శాతం నమోదైంది. 119వ బూత్‌లో 851 ఓట్లకు గాను 538, 120వ బూత్‌లో 1,413కు 972, 121వ బూత్‌లో 1,427కు 848, 123వ బూత్‌లో 985 ఓట్లకు 746, 124వ నంబర్ బూత్‌లో 812కు 606, 125వ బూత్‌లో 886కు 630, 126వ బూత్‌లో 630కు 492 ఓట్లు పోలయ్యాయి. అదేవిధంగా 130వ బూత్‌లో 1,277 ఓట్లకు గాను 832, 142వ బూత్‌లో 1,145కు 726, 143వ బూత్‌లో 707కు 528, 144వ బూత్‌లో 950కు 630, 145వ బూత్‌లో 1,344కు 1,139కు, 146వ బూత్‌లో 806కు 559, 147వ బూత్‌లో 1,276 ఓట్లకు గాను 998 పోలయ్యాయి.
- 63వ వార్డులో 8,750 ఓట్లకు గాను 6,007 పోలవ్వడంతో 68.7 శాతం నమోదైంది. 154వ నంబర్ బూత్‌లో 1,033 ఓట్లకు గాను 785, 155వ బూత్‌లో 630కు 485, 156వ బూత్‌లో 984కు 730, 157వ బూత్‌లో 926కు 623, 158వ బూత్‌లో 717కు 478, 159వ బూత్‌లో 1,368కు 940, 160వ బూత్‌లో 466కు 200, 161వ బూత్‌లో 807కు 451, 162వ బూత్‌లో 557కు 397, 163వ నంబర్ బూత్‌లో 1,262 ఓట్లకు గాను 918 ఓట్లు పోలయ్యాయి.

పెందుర్తిలో స్వల్పంగా తగ్గిన ఓటింగ్ శాతం

పెందుర్తి: సార్వత్రిక ఎన్నికల్లో పెందుర్తి నియోజకవర్గానికి సంబంధించి స్వల్పంగా ఓటింగ్ శాతం తగ్గింది. నియోజకవర్గంలోని 299 పోలింగ్ బూత్‌లలో 3,07545 మంది ఓటర్లకు గాను 2,28,740 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోవడంతో 74.38 శాతం నమోదైంది. పురుషులు 1,11970 మంది. మహిళలు 1,16,766 మంది పోలింగ్‌లో పాల్గొన్నారు. అలాగే ఐదుగురు ట్రాన్స్‌జెండర్స్‌కు గాను నలుగురు ఓట్లు వేశారు. పురుషులు కంటే మహిళల ఓట్లే 4,790 అధికంగా పోలయ్యాయి. కాగా 2019 సార్వత్రిక ఎన్నికల్లో 'పెందుర్తి'లో 74.59 శాతం ఓటింగ్ నమోదవ్వగా.. ఈసారి 74.38 శాతం నమోదైంది. దీంతో స్వల్పంగా '.21' శాతం తగ్గింది. 2019 ఎన్నికల్లో 2,68,875 మంది ఓటర్లకు 1,96,634 (74.59) మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

ఆర్వో తీరుపై విమర్శలు

విశాఖ, అనకాపల్లి జిల్లాలకు విస్తరించిన పెందుర్తి నియోజకవర్గ ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఆర్వో (రిటర్నింగ్ అధికారి) పనితీరుపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పోలింగ్ నిర్వహణలో పలు బూత్‌లలో ఈవీఎంలు మొరాయించినప్పటికీ ఆర్వో సకాలంలో చర్యలు తీసుకోకపోవడంతో కొన్ని కేంద్రాల్లో రాత్రి పది గంటల వరకు పోలింగ్ జరిగిందని రాజకీయ పార్టీల వారు ఆరోపిస్తున్నారు. అలాగే పోలింగ్ సరళికి సంబంధించి ఎప్పటికప్పుడు సమాచారం తెలియపరచాల్సి ఉన్నప్పటికీ సిబ్బంది వివరాలు చెప్పడంలో అశ్రద్ధ చూపారన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి.

వైసీపీ ‘పశ్చిమ’ కార్యాలయంలో వార్డుల వారీగా సమీక్షలు

ముఖ్య నాయకులు, కార్యకర్తలతో చర్చించిన నియోజకవర్గ అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్

ఎన్.ఎ.డి.జంక్షన్ మే 14: మర్రిపాలెం వుడా లేఅవుట్‌లో ఉన్న వైసీపీ పశ్చిమ కార్యాలయంలో మంగళవారం ఉదయం వార్డుల వారీగా నియోజకవర్గ అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్ సమీక్షలు నిర్వహించారు. ఈ నియోజకవర్గ పరిధిలో ఉన్న 42, 52, 56 నుంచి 92 వార్డులకు సంబంధించిన ముఖ్య నాయకులు, కార్యకర్తలతో వార్డుల వారీగా ఆయన సమావేశమయ్యారు. ఏఏ వార్డుల పరిధిలోని బూత్‌లలో ఎక్కువ శాతం ఓట్లు పోలయ్యాయి, ఎక్కడైనా ఇబ్బందులు తలెత్తాయా, తదితర అంశాలపై ఆయన అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా 89, 90, 91, 92 వార్డుల్లో అత్యధికంగా 69 నుంచి 74 శాతం వరకు ఓట్లు పోలైనందున ఆయా ప్రాంతాల్లో వైసీపీకి, టీడీపీకి ఎన్ని ఓట్లు వచ్చి ఉంటాయన్న విషయాలపై చర్చించారు. అదేవిధంగా పోలింగ్‌శాతం తక్కువ ఉన్న వార్డులకు చెందిన నాయకులతో ఆనంద్‌కుమార్ మాట్లాడారు. పార్టీ విజయం కోసం నెలన్నరగా కృషి చేసిన నాయకులు, కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్, నాయకులు బెహరా భాస్కరరావు, గునిశెట్టి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమాలతో ఉక్కును కాపాడుకుంటాం

పరిరక్షణ పోరాట కమిటీ నాయకుడు వరసాల శ్రీనివాసరావు



దీక్షా శిబిరంలో ఉక్కు పోరాట కమిటీ నాయకులు

కూర్మన్నపాలెం, మే 14: ఐక్య ఉద్యమాల ద్వారా స్టీల్‌ప్లాంటును పరిరక్షించుకుంటామని ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకుడు వరసాల శ్రీనివాసరావు అన్నారు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణను నిరసిస్తూ కూర్మన్నపాలెంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు మంగళవారం నాటికి 1,188వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బొగ్గు కొరత వల్ల ఉక్కు ఉత్పత్తులు సాధారణ స్థాయికి పడిపోతున్నాయన్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం సెయిల్, ఎన్ఎండీసీ బృందం ఉక్కు ప్రధాన విభాగాలైన బ్లాస్ట్ ఫర్నేస్, ఎస్ఎంఎస్, బ్యాటరీలను పరిశీలించారని, సాధారణ ఉక్కు ఉత్పత్తికి ఎలాంటి అవాంతరాలు లేవని స్పష్టం చేశారన్నారు.

కమిటీ చైర్మన్ డి.ఆదినారాయణ మాట్లాడుతూ ఉక్కు పరిశ్రమను ప్రైవేటీకరణ చేసేందుకు కుట్ర పన్నుతూ కార్మిక వర్గం కడుపు మండేలా చేయడంతో పాటు దేశంలోని ప్రభుత్వ రంగాలను ప్రశ్నార్థకంగా మారుస్తూ దుర్మార్గ పాలన సాగిస్తున్న బీజేపీ ప్రభుత్వానికి నూకలు చల్లే సమయం ఆసన్నమైందన్నారు. ఇప్పటికైనా స్టీల్‌ప్లాంటుకు సొంత గనులు కేటాయించి ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

ఘనంగా మండల దీక్ష కలశాల ఊరేగింపు



కలశాల ఊరేగింపులో పాల్గొన్న భక్తులు, తదితరులు

పెదగంట్యాడ, మే 14: ఇక్కడి వాంబేకాలనీ వెంకటాద్రిపై ఉన్న వేంకటేశ్వరస్వామి 108 మండల దీక్ష కలశాల ఊరేగింపును మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆలయంలో శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్ఠాపన జరిగి 41 రోజులు పూర్తయిన సందర్భంగా ప్రత్యేక పూజలు జరిపారు. స్వామివారికి సంప్రోక్షణ గావించాక పూజలు చేశారు. మామిడితోట వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రధాన అర్చకులు రమణానందస్వామి చేతుల మీదగా హోమాలు నిర్వహించారు. వికాస్‌నగర్ రామాలయం నుంచి వాంబే కాలనీలోని శ్రీవారి ఆలయం వరకు కలశాలతో ఊరేగింపు చేపట్టారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త మంత్రి మంజుల, సింహాచలం దేవస్థానం ట్రస్టీ దొడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ యువతకు ఉచిత ఉపాధి కోర్సులు

విశాఖపట్నం, మే 14: కంచరపాలెం బాలికల ఐటీఐ ప్రాంగణంలోని నేషనల్ కెరీర్ సర్వీస్ సెంటర్ ఆధ్వర్యంలో జూలై ఒకటో తేదీ నుంచి ప్రారంభంకానున్న ఉచిత ఉపాధి కోర్సులకు ఎస్టీ, ఎస్సీ కులాలకు చెందిన అభ్యర్థులనుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. ఈ మేరకు సబ్‌రీజనల్ ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ శ్యాంసుందర్ నిట్టల కోర్సుల వివరాలను మంగళవారం వెల్లడించారు. కేంద్ర ఉపాధి, లేబర్ డిపార్టుమెంట్ ఆధ్వర్యంలో ఈ శిక్షణను ఏడాది పాటు ఉచితంగా అందించనున్నట్టు పేర్కొన్నారు. కాంపిటేటివ్ ఎగ్జామ్స్, వివిధ కంప్యూటర్ కోర్సుల్లో శిక్షణను అందించనున్నారు. శిక్షణ కాలంలో ఎంపికైన వారికి నెలకు రూ.వెయ్యి స్టైఫండ్‌ను అందించనున్నారు. అర్హులు దరఖాస్తులను ఆన్‌లైన్ ద్వారా చేసుకోవచ్చును. అభ్యర్థుల వయస్సు జూలై ఒకటో తేదీ నాటికి 30 ఏళ్లు ఉండాలి. ఆసక్తి, అర్హత గల యువత నేషనల్ కెరీర్ సర్వీస్ సెంటర్‌లో సంప్రదించాలని ఆయన సూచించారు. దరఖాస్తు గడువు జూన్ 15తో ముగియనున్నది.

జూలో 21 నుంచి సమ్మర్ క్యాంప్

విశాఖపట్నం ఆరిలోవ, మే 14: ఇందిరాగాంధీ జంతు ప్రదర్శనశాలలో ఈనెల 21 నుంచి జూన్ ఒకటో తేదీ వరకు రెండు విడతలుగా వేసవి శిబిరం నిర్వహించనున్నట్టు క్యూరేటర్ డాక్టర్ నందనీ సలారియా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ క్యాంపులో పాల్గొనదలచిన వారు రూ.500 చెల్లించి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని తెలిపారు. ఐదు సంవత్సరాల వయసు నుంచి 18 సంవత్సరాల వయసు వరకు బాలబాలికలు ఈ శిబిరంలో పాల్గొనవచ్చునని తెలిపారు. ఐదు నుంచి 11 సంవత్సరాల వయసు వారికి 21 నుంచి 25 తేదీ వరకు, 12 నుంచి 18 సంవత్సరాల వయసు వారికి 28 నుంచి జూన్ ఒకటో తేదీ వరకు క్యాంప్ నిర్వహిస్తామన్నారు. ఇందులో ప్రధానంగా చిన్నారులకు కొత్త అనుభూతిని కలిగించేందుకు వీలుగా వినూత్న కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వన్య ప్రాణులు, బర్డ్‌వాచింగ్ తెలుసుకోవడం, గైడెడ్ జూ టూర్, వన్య ప్రాణులకు అందించే వైద్య చికిత్స, వాటికి ఏర్పాటు చేసిన సౌకర్యాలను వివరిస్తామన్నారు. జూ వెటర్నరీ ఆస్పత్రిని సందర్శించే అవకాశం కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమాలు చిన్నారులకు విజ్ఞానాన్ని అందిస్తాయని ఉత్సాహవంతులు 9440810213 నంబరుకు ఫోన్ చేసి పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు.

రోడ్లపై పశువులు: వాహనదారులకు ఇక్కట్లు



పాత గాజువాక బస్టాప్ సమీపంలోని రోడ్డుపై పశువులు

గాజువాక, మే 14: గాజువాకలో ఎక్కడ పడితే అక్కడ ప్రధాన రహదారుల్లో పశువులు తిష్ట వేస్తుండడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బస్టాప్‌లలో సైతం పశువులు ఉంటుండడంతో ప్రయాణికులు ఇక్కట్లకు గురవుతున్నారు. వీటివల్ల ఎండ ఉన్నా బస్టాప్‌లలోకి వెళ్లలేకపోతున్నామని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. రహదారులపై రాత్రిపూట ఆవులు, గేదెలు మరీ అధికంగా ఉంటున్నాయని, వీటివల్ల ఒక్కోసారి ప్రమాదాల బారిన పడుతున్నామని వాపోతున్నారు. అందువల్ల రోడ్లపై పశువులు సంచారం లేకుండా అధికారులు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి



మృతురాలు కృష్ణవేణి

మల్కాపురం, మే 14: డాక్‌యార్డు వద్ద సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన మహిళ మంగళవారం మృతి చెందింది. మల్కాపురం పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. అల్లిపురానికి చిట్టూరి కృష్ణవేణి (45) డాక్‌యార్డులో కాంట్రాక్టు కార్మికులిగా పని చేస్తుంది. సోమవారం ఎన్నికల్లో ఓటు వేశాక డాక్‌యార్డులోకి వెళుతుండగా సింధియా వైపు మోటర్ బైక్‌పై వస్తున్న అవినాశ్ అనే వ్యక్తి ఆమెను ఢీకొనడంతో తీవ్రంగా గాయపడింది. ఈ మేరకు ఆమెను కేజీహెచ్ తరలించగా మంగళవారం ఉదయం చికిత్స పొందుతూ మృతి చెందింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సినిమా గైడ్

- **బాక్ :** జగదాంబ, శ్రీరామ, శ్రీకన్య, శ్రీలక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), సుకన్య (గోపాలపట్నం), లక్ష్మీ (గాజువాక)
- **ఆ ఒక్కటి అడక్కు :** మెలోడీ, సంగం, కిన్నెర, గోకుల్, ఊర్వశి (కంచరపాలెం), నరసింహ (గోపాలపట్నం), లిఖిత(శ్రీహరిపురం), శ్రీకన్య-2 (గాజువాక), శ్రీకన్య సినీపోలిస్ , దుర్గ, (మధురవాడ).
- **ప్రసన్నవదనం :** శరత్, వెంకటేశ్వర-1, శ్రీలక్ష్మీనరసింహ-2 (104 ఏరియా), సౌజన్య (గోపాలపట్నం),
- **శబరి :** వెంకటేశ్వర.
- **రత్నం :** అన్నపూర్ణ (కూర్మన్నపాలెం), అరుణ (పెదగంట్యాడ), నటరాజ్ (పెందుర్తి), సీతారామయ్య (పరవాడ), రాములమ్మ (తగరపువలస)
- **గీతాంజలి మళ్ళీ వచ్చింది :** రమాదేవి, మౌర్య (గోపాలపట్నం), నటరాజ్-2 (పెందుర్తి), సప్తగిరి (తగరపువలస)
- **ది ఫ్యామిలీ స్టార్ :** కామేశ్వరి, శ్రీనరసింహ (గోపాలపట్నం)
- **టిల్లు స్క్వేర్ :** శారద, మోహిని (గాజువాక),
- **గాడ్జిల్లా వర్సెస్ కాంగ్ :** శ్రీవెంకటేశ్వర

రైతు బజార్‌లో ధరలు (కిలో/ రూ.ల్లో)

ఉల్లిపాయలు 25, టమాటా 21, వంకాయలు (తెలుపు) 20, వంకాయలు (నలుపు) 20, బెండకాయలు 38, పచ్చిమిర్చి 50, కాకరకాయలు 34, బీరకాయలు 44, ఆనపకాయ 20, కాలీఫ్లవర్ 34, క్యాబేజీ 26, క్యారేట్ 36, దొండకాయలు 27, బంగాళదుంపలు 27, అరటికాయ (పెద్దది) 6, మునక్కాడలు (కిలో) 34, అల్లం (పాతది) 150, బరబాటి 50, ముల్లంగి 42, నిమ్మకాయలు (కిలో) 98, గోరుచిక్కుడు 36, దోసకాయలు 24, వెల్లుల్లి (పెద్దవి) 185, కొబ్బరికాయ (పెద్దది) 23, బీన్స్ (పెన్సిల్) 70, పొటల్స్ 42, కీరదోస 30, క్యాప్సికమ్ 60, పొట్లకాయ (పెద్దది) 20, చేమదుంపలు 44, చిలగడదుంపలు 42, కంద 66, దేముడు చిక్కుడు 52, కొండఉసిరి 90, కరివేపాకు (కిలో) 40, కొత్తిమీర (పెద్దకట్ట) 20, పుదీన (కట్ట) 5, చుక్కకూర (కట్ట) 3, పాల కూర (కట్ట) 3, తోటకూర (కట్ట) 3, మామిడికాయలు 40, బూడిద గుమ్మడికాయ 28, కర్రపెండలం 24, మామిడి అల్లం 70, బొప్పాయి 38, జామకాయలు (కిలో) 40.

కోడిగుడ్లు (నెక్)

(వంద - రూ.లలో)

విశాఖపట్నం	550
విజయనగరం	554
శ్రీకాకుళం	554

చికెన్ ధరలు

బ్యాగ్

రైతు ధర	--	130
ఫారం ధర	--	150
విత్ స్కిన్	--	270
స్కిన్‌లెస్	--	280



అక్కిరెడ్డిపాలెంలో నేలకొరిగిన విద్యుత్ స్తంభాలు, చెట్లను తొలగిస్తున్న సిబ్బంది



సరిపల్లిలో విద్యుత్ స్తంభంపై ఒరిగిన తాటిచెట్టు

పెందుర్తిలో ఈదురుగాలుల బీభత్సం

- పలుచోట్ల నేలకొరిగిన విద్యుత్ స్తంభాలు, విరిగిపడిన చెట్లు
- విద్యుత్ సరఫరాకు అంతరాయం

పెందుర్తి, మే 14: పెందుర్తిలో సోమవారం రాత్రి కురిసిన కురిసిన భారీ వర్షానికి బలమైన ఈదురుగాలులు తోడవ్వడంతో విద్యుత్ శాఖకు అపారమైన నష్టం వాట్లిఇంది. గాలుల బీభత్సానికి పలుచోట్ల విద్యుత్ స్తంభాలు నేలకొరగడంతో పాటు చెట్లు స్తంభాలపై పడిపోయాయి. దీంతో విద్యుత్ సరఫరాకు సుమారు నాలుగు గంటల పాటు అంతరాయం వాటిల్లింది. ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని సంబంధిత సిబ్బంది రాత్రింబవళ్లు శ్రమించి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు. ఈదురుగాలులతో కురిసిన భారీ వర్షం కారణంగా మండలంలోని సరిపల్లి, గుర్రమ్మపాలెం, అక్కిరెడ్డిపాలెం, రాజయ్యపేట, వాలిమెరకల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. పలుచోట్ల విద్యుత్ స్తంభాలపై తాటిచెట్లతో పాటు పలు చెట్లు విరిగిపడడంతో వైర్లు తెగిపోవడంతో ముందస్తు జాగ్రత్తగా అధికారులు కరెంటు సరఫరాను నిలిపివేశారు. దీంతో సోమవారం రాత్రి ఓటర్లు ఉన్న పోలింగ్ కేంద్రాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగడంతో సిబ్బంది ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశారు. ఈ క్రమంలో విద్యుత్ శాఖ ఏఈ బి.రవి, లైన్‌మన్ బి.నాయుడు, కాంట్రాక్టర్ జయసింహ ఆధ్వర్యంలో ఇరవై మంది సిబ్బంది యుద్ధప్రాతిపదికన విద్యుత్ పునరుద్ధరణ పనులు చేపట్టారు. క్రేన్ సహాయంతో నేలకొరిగిన విద్యుత్ స్తంభాలను, పోల్స్ పై పడిన చెట్లను పక్కకు తీసి రహదారిపై ప్రజల రాకపోకలకు ఇబ్బంది లేకుండా చేశారు. విరిగిపడిన పది విద్యుత్ స్తంభాల స్థానంలో మంగళవారం ఉదయం నుంచి కొత్తవి ఏర్పాటు చేసి వైర్లను సరిచేసి మరమ్మతులు పూర్తిచేసి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు.

అమ్మో బీసీ రోడ్డు

ఈ మార్గంలో ఇష్టారాజ్యంగా పార్కింగ్ చేస్తున్న భారీ వాహనాలు

రాత్రిపూట ప్రమాదాల బారిన పడుతున్న ఉక్కు కార్మికులు



బీసీ రోడ్డులో నిలిపిన భారీ వాహనాలు

ఉక్కుటౌన్‌షిప్, మే 14: స్టీల్‌ప్లాంట్ బీసీ రోడ్డు మార్గం ప్రమాదాలకు నిలయంగా మారింది. దీంతో ఈ మార్గంలో ప్రయాణమంటేనే ఉక్కు కార్మికులు హడలిపోతున్నారు. స్టీల్‌ప్లాంటుకు వచ్చే భారీ వాహనాలు, ట్యాంకర్లను రోడ్డు పక్కనే ఇష్టానుసారంగా నిలిపివేస్తున్నారు. అసలే చీకటిమయంగా ఉండే ఈ మార్గంలో ఎటువంటి సిగ్నల్ లైట్లు వేయకుండా రాత్రి సమయాల్లో భారీ వాహనాలను నిలిపి ఉంచడంతో తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. పదిహేను రోజుల క్రితం ఇలానే రోడ్డు పక్కన భారీ వాహనాన్ని ఎలాంటి సిగ్నల్ లైట్లు వేయకుండా నిలిపివేయడంతో ఉక్కు కార్మికుడొకరు 'బీ' షిఫ్ట్ విధులు ముగించుకుని ఇంటికి తిరిగివెళుతూ చీకట్లో ఆ వాహనాన్ని ఢీకొన్నాడు. అదృష్టవశాత్తు ప్రాణాపాయం తప్పినప్పటికీ తీవ్ర గాయాలకు గురై ఆస్పత్రిలో చికిత్స పొందాడు.

ఇటువంటి సంఘటనలు నిత్యం బీసీ రోడ్డులో జరుగుతుంటాయి. రోడ్డు పక్కన వాహనాలు నిలపకుండా చూడాలని అధికారులకు విన్నవించినా ఫలితం లేకుండా పోయిందని కార్మిక నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ట్యాంకర్లను నిలిపివేస్తుండడం వల్లే ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని, అందువల్ల ఇప్పటికైనా అధికారులు స్పందించి తగిన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.



సమావేశమైన దేవస్థానం అధికారులు


22న సింహాచలంలో నృసింహ జయంతి

సింహాచలం, మే 14: నృసింహస్వామి ఆవిర్భావ నక్షత్రం స్వాతిని పురస్కరించుకుని ఈ నెల 22న నృసింహ జయంతిని, అదే రోజు ఆర్జిత స్వాతి నక్షత్ర హవనాన్ని నిర్వహించాలని వైదిక కమిటీ నిర్ణయించినట్టు సింహాచల దేవస్థానం ఈవో ఎస్.శ్రీనివాసమూర్తి తెలిపారు. ఈ మేరకు కార్యాచరణపై వైదిక, ఇంజనీరింగ్ అధికారులతో మంగళవారం రాత్రి ఆలయ కల్యాణ మండపంలో సమావేశమై సమగ్రంగా చర్చించారు. నృసింహ జయంతి, స్వాతి నక్షత్ర హవనం ఒకే రోజు జరపాల్సి ఉన్నందున ఉత్తర రాజగోపురం ఎదురుగా ఉన్న పాత కల్యాణ గ్రౌండ్స్‌లో హోమం నిర్వహణకు ఏర్పాట్లు చేయాలని ఈఈ రాంబాబును ఆదేశించారు. స్వాతి హోమంలో పాల్గొనే భక్తులు రూ.2500 చెల్లించి ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా పాల్గొనవచ్చని, హోమం టికెట్లు సింహగిరిపై పీఆర్వో కార్యాలయం లేదా ఏపీ టెంపుల్స్ఏపీ.జీవోవీ.ఇన్ వెబ్‌సైట్‌లో పొందవచ్చన్నారు. ఆ రోజు సాయంత్రం నాలుగు గంటలకు కృష్ణాపురం గోశాలలో నృసింహ జయంతిని నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. సమావేశంలో ఏఈవో ఎస్.ఆనందకుమార్, వీవీవీ రమణమూర్తి, కేకే రాజేంద్రకుమార్, నరసింహరాజు, ఈఈ శ్రీనివాసరాజు, తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ సరళిపై అభ్యర్థుల ఆరా!

గత నెల రోజులుగా బిజీబిజీగా గడిపిన నాయకులు పోలింగ్ ముగిసిన అనంతరం మరింత బిజీగా గడిపారు. కొంతమంది కుటుంబసభ్యులతో సరదాగా గడపగా, మరికొందరు పోలింగ్ సరళిపై ఆరాతీస్తూ కనిపించారు. ప్రధాన పార్టీల అభ్యర్థులు మంగళవారం ఎలా గడిపారనే అంశంపై 'ఆంధ్రజ్యోతి' దృష్టి సారించింది. ఎక్కువమంది నాయకులు, కార్యకర్తలతో సమావేశమై ఓటింగ్ జరిగిన తీరును తెలుసుకున్నారు. ఎక్కడెక్కడ ఏ స్థాయిలో తమకు ఓట్లు పడ్డాయి, ఎక్కడ విఫలమయ్యామో చర్చించుకోవడం కనిపించింది. - ఆంధ్రజ్యోతి, విశాఖపట్నం


ఓటింగ్ లెక్కల్లో బిజీగా ఉత్తర కూటమి అభ్యర్థి విష్ణుకుమార్‌రాజు


బీచ్‌లో కుటుంబసభ్యులతో సరదాగా గడుపుతున్న ఎంపీ కూటమి అభ్యర్థి శ్రీభరత్


కుటుంబ సభ్యులతో దక్షిణ కూటమి అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస్


పార్టీ నాయకులతో సమావేశమైన పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు


భీమిలి పార్టీ కార్యాలయంలో నేతలతో వైసీపీ అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాసరావు


పార్టీ కార్యాలయంలో నేతలతో ఉత్తర వైసీపీ అభ్యర్థి కేకే రాజు


వైసీపీ నాయకులతో సమావేశమైన వైసీపీ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ

ముగిసిన ఫ్రెండ్స్ టీ20 క్రికెట్ లీగ్ టోర్నీ



విన్నర్స్ టీమ్ సోనా సూపర్ కింగ్స్

విశాఖపట్నం (స్పోర్ట్సు), మే 14: వాల్తేరు రైల్వే స్టేడియంలో జరిగిన ఫ్రెండ్స్ టీ20 క్రికెట్ లీగ్ టోర్నీలో సోనా సూపర్ కింగ్స్ చాంపియన్స్ ట్రోఫీని కైవసం చేసుకోగా దయారామ్ రాయల్స్ రన్నరప్‌గా నిలిచింది. టోర్నీ ముగింపు కార్యక్రమానికి నవయుగ కనస్ట్రక్షన్స్ విజయ్ కుమార్, నాగేశ్వరరావు ముఖ్య అతిధు లుగా హాజరై విన్నర్స్‌కు రూ.లక్ష 50 వేలు నగదు బహుమతితోపాటు చాంపియన్ ట్రోఫీని అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ షట్లర్ లింగేశ్వరరావు, నిర్వాహకులు కరణ్ తదితరులు పాల్గొన్నారు.

సీబీఎస్ఈ ఫలితాల్లో శ్రీ ప్రకాష్ విద్యార్థుల ప్రతిభ


అధిక మార్కులు సాధించిన విద్యార్థులతో అధ్యాపకులు

సీతమ్మధార, మే 14: సీబీఎస్ఈ పదవ, పన్నెండవ తరగతుల పరీక్షల్లో నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించి విశాఖ శ్రీ ప్రకాష్ విద్యానికేతన్ విద్యార్థులు మరోసారి సత్తాచాటారు. పదో తరగతిలో 255 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా రుతల సాయి అభిరాం (484/500), ఎస్.ఆర్షియా (484/500) ఆడారి హరిప్రియ (483/500), నైతిక్ జైన్ (483/500), మండ లక్ష్మి సంహిత (481/500), షేక్ అర్షియా (481/500), మార్కులు సాధించారు. 62 మంది విద్యార్థులు 90 శాతం పైగా మార్కులు సాధించారు. పన్నెండో తరగతిలో 44 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా పైలా విజయ్ కుమార్ (459), దవల సుబ్రహ్మణ్య ఆదిత్య (458), తంగుడు గణేష్ (452), బి.సత్యశ్రీ అని రుద్ (440), ఎం.సోహన్ నాయుడు (448) మార్కులు సాధించారు. ఐదుగురు 90 శాతంపైగా మార్కులు సా ధించారు. విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ చిట్టూరి వాసుప్రకాష్ అభినందించారు.

కలెక్టరేట్ ఉద్యోగికి సన్మానం

మహారాణిపేట, మే 14: కేజీహెచ్‌లో ఉద్యోగం చేస్తున్న నీలాపు శ్రీనివాసరావుకు ఇంటర్‌నేషనల్ గ్లోబల్ పీస్ యూనివర్శిటీ ఆయన చేసిన సేవలకు గాను ఢిల్లీలో డాక్టరేట్ ప్రదానం చేశారు. ఈసందర్భంగా మంగళవారం ఆయనకు కేజీహెచ్‌లో సీఎస్ఆర్ఎంఓ డాక్టర్ లక్ష్మీతులసి ఆధ్వర్యంలో ఉద్యోగులు, అధికారులు సన్మానించారు. తమ తోటి ఉద్యోగికి డాక్టరేట్ రావటం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో శ్రీనివాసరావు, ఉద్యోగులు గోవిందరావు, ఏ రామారావు, వీ లక్షణ, పార్వతి, బేగం తదితరులు పాల్గొన్నారు.

జనసేనలో పలువురి చేరిక

అక్కయ్యపాలెం, మే 14: గ్రేటర్ 44వ వార్డుకు చెందిన పలువురు యువకులు జనసేన పార్టీలో చేరారు. జనసేన నాయకుడు గొంటు మోహన్‌రావు ఆధ్వర్యంలో ఈయువకులకు పార్టీ ఉత్తర నియోజకవర్గ ఇన్‌చార్జిపసుపులేటి ఉషాకిరణ్ కండువాలు వేసి ఆహ్వానించారు.

నార్త్‌లో 64.63 శాతం పోలింగ్

» మొత్తం 2,85,789 ఓట్లు.. పోలయినవి.. 1,84,703

» మహిళా ఓటర్లు అధిక శాతం నమోదు

సీతమ్మధార, మే 14: సార్వత్రిక ఎన్నికల్లో ఉత్తర నియోజకవర్గం పరిధిలో గత సారి కంటే ఈసారి ఓటింగ్ శాతం పెరిగింది. గతంలో 2019లో 82 శాతం ఓటింగ్ కాగా, ఈసారి ఎన్నికల్లో 64.63 శాతం నమోదైంది. ఉత్తర నియోజకవర్గంలో మొత్తం 275 పోలింగ్ బూతులు, మొత్తం ఓటర్లు 2,85,789 ఉండగా, అందులో 1,84,703 మంది ఓట్లు వేసి ఓటు హక్కును వినియోగించుకున్నట్లు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ డి.ఆఖిల తెలిపారు. ఇందులో మహిళలు 4వేల మంది అధికంగా ఉన్నారు. మహిళలు 94,566 మంది, పురుషులు.. 90,124 ఓటు వేశారు. ఓటింగ్ ప్రక్రియ ఉత్తరంలో ప్రశాంతంగా జరిగిందని, 275 పోలింగ్‌బూత్‌లో మాత్రమే ఓటర్లు అధి కం గా వచ్చి ఎన్నికల నియమావళి సమ యానికి మించి ఓట్లు వేసినట్లు ఆర్ఓ తెలిపారు.


ఎన్నికల రిటర్నింగ్ అధికారి అఖిల

దక్షిణ నియోజకర్గంలో 63.04

మహారాణిపేట, మే 15: దక్షిణ నియోజక ర్గంలో మొత్తం ఓట్లతో 2,16, 270 ఓట్లలో 1. 37,474 ఓట్లు పోలయ్యాయి. 63.04 శాతం ఓటింగ్ నమోదైంది. మహిళలు 71, 209, పురుషులు 66, 260 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు.

కూటమి విజయం ఖాయం

» టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహ్మద్ నజీర్

మహారాణిపేట, మే 14: యువత పెద్ద ఎత్తున ఓటింగ్‌లో పాల్గొనడం, ప్రజలు అధిక సంఖ్యలో పోలింగ్ కేంద్రాలకు తరలిరావడం తదతర పరిణా మాలు ఎన్నికల్లో తెలుగుదేశం, బీజేపీ, జనసేన కూటమి విజయాన్ని సూచిస్తున్నాయని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహ్మద్ నజీర్ అ న్నారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. కూటమి కి రాష్ట్రంలో సుమారు 125 నుంచి 140 అసెంబ్లీ సీట్లు, 20 నుంచి 23 పార్ల మెంట్ స్థానాల్లో అద్భుత విజయం సాధించే వీలున్నట్లు వివిధ ప్రాంతాలను నుంచి వస్తున్న సమాచారం బట్టి తెలుస్తోందని అన్నారు. వివిద రాష్ట్రాలు, విదేశాల నుంచి లక్షలాది ప్రజలు తరలివచ్చి కూటమిని ఆశీర్వదించారన్నారు. ఐదేళ్లగా రాష్ట్రంలో అస్తవ్యస్త పాలనతో విసిగి పోయిన ప్రజలు కూటమి పాలన వైపు మొగ్గు చూపారన్నారు. భారీ సంఖ్యలో ఓటర్లు ఓటింగ్‌కు తరలిరావటం అభినందనీయమని, వారందరికి కృతజ్ఞతలు తెలిపారు. వార్ వన్‌సైడ్‌గా కూటమిదే ఈసందర్భంగా నజీర్ విజయమని పునరుద్ఘాటించారు.

టీడీపీ, జనసేన శ్రేణుల్లో జోష్...

జగదాంబ కూడలి: దక్షిణ నియోజకవర్గంలో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస్ గెలుపు ఖాయమని ఆ పార్టీల శ్రేణులు ఆశాభావం వ్యక్తంచేశాయి. సోమవారం టర్నర్ చౌల్ట్రీ మెయిన్ రోడ్డు వద్ద స్థానిక 30 వార్డుకు చెందిన మాజీ కార్పొరేటర్, టీడీపీ నాయకురాలు పోలిపిల్లి జ్యోతి, వార్డు నాయకులు, మహిళలు రోడ్డుపైకి వచ్చి ప్రజానీకానికి కృతజ్ఞతలు తెలిపారు. కూటమి గెలుపు కోసం ఓటేసిందుకు వారికి అభినందనలు తెలిపారు. దక్షిణంలో వైసీపీ ఆరాచకానికి ప్రజలు చరమగీతం పాడారంటూ అభిప్రాయం వ్యక్తం చేశారు. జగదాంబ జంక్షన్ నుంచి వన్‌టౌన్ పాతపోస్టాఫీసు వరకు విస్తరించి ఉన్న అన్ని వార్డులో కూటమి అభ్యర్థికి భారీ మెజార్టీ వస్తుందని మాజీ కార్పొరేటర్, టీడీపీ మహిళా ఎస్సీ నాయకురాలు జ్యోతి అభిప్రాయపడ్డారు. వంశీకృష్ణను కలసి వార్డుల విశ్లేషణ ఇవ్వనున్నట్లు వె ల్లడించారు. ఈకార్యక్రమంలో వార్డు ప్రతినిధులు పాల్గొన్నారు.

టౌన్‌కొత్తరోడ్డు వద్ద కూలిన కల్వర్టు శ్లాబ్ నిర్మాణం

» రోడ్డుపై ప్రవహించిన మురుగునీరు

జగదాంబ కూడలి, మే 14: రోడ్డు విస్తరణలో భాగంగా టౌన్ కొత్తరోడ్డు వద్ద కాలువలపై నిర్మిస్తున్న కల్వర్ట్ శ్లాబ్ కుప్పకూలింది. సోమవారం రాత్రి కురిసిన వర్షంతో టర్నర్ చౌల్ట్రీ నుంచి పూర్ణామార్కెట్ వరకు గల కాలువలు, ఇతర ఎగువ ప్రాంతాల నుంచి నీరు కొ ట్టు వచ్చింది. దీంతో టౌన్ కొత్తరోడ్డునుంచి కురుపాం మార్కెట్ వరకు నిర్మాణంలోని శ్లాబ్ కల్వర్టులు పలుచోట్ల దెబ్బ తిన్నాయి. నిర్మాణంలో కొంతమేర కొట్టుకుపోయింది. దీంతో టౌన్‌కొత్త రోడ్డు కో-ఆపరేటివ్ బ్యాంక్ వ ద్ద నిర్మాణ పనులకు ఇబ్బందులు తలెత్తాయి. రహదారులు జలమయంగామారాయి. వర్షం నీటితోపాటు కాలువలో మురుగు కలిపోయి ప్రవహించడంతో స్థానికులు అవస్థలు ఎదుర్కొన్నారు. వాచ్‌హౌస్ నుంచి పూ ర్ణామార్కెట్ వరకు నిర్మించిన కల్వర్ట్‌లు పూర్తికావడంతో కాలువల్లోకి మురుగు నీటిని జీవీఎంసీ ఇంజనీరింగ్ విభాగం పంపింది. అలాగే, ఏవీఎన్ కాలేజీ మెయిన్ రోడ్డునుంచి టౌన్‌కొత్త రోడ్డు పాత పోస్టాఫీసు వరకు చేపడుతున్న కల్వర్ట్ నిర్మాణ పనుల్లో జాప్యంతోనే ఈ దుస్థితి నెలకొన్నట్టు పరిసర వాసులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. అయితే,నాణ్యతాలోపం తో నిర్మించిన గట్లు దెబ్బతిన్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి.


సోమవారం రాత్రి కురిసిన వర్షంతో కూలిన డ్రైనేజీ పలకలు

పోలింగ్ నిర్వహణలో వైఫల్యం

... 5వ పేజీ తరువాయి

మహిళలు వినియోగించుకోవడానికి మరుగుదొడ్లు లేకపోవడంతో గంటల కొద్దీ ఓటర్లు ఇబ్బంది పడ్డారు.

సక్రమంగా అమలు కాని రేషనలైజేషన్

నియోజక వర్గాల్లో ఓటర్ల సంఖ్యను బట్టి పోలింగ్ కేంద్రాల సంఖ్య, వాటిలో ఎక్కడ, ఎంతమందికి అవకాశం కల్పించాలనే దానిపై అధికారులు సరైన నిర్ణయం తీసుకోలేకపోయారు. ఉదాహరణకు తూర్పు నియోజకవర్గంలో కృష్ణా కాలేజీనే తీసుకుంటే అక్కడ భారీ సంఖ్యలో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటుచేశారు. వాటికి ఓటర్ల కేటాయింపులో రేషనలైజేషన్ పాటించలేదు. ఒక కేంద్రానికి 500 మంది ఓటర్లను కేటాయిస్తే, పక్కనే ఉన్న మరో కేంద్రానికి 1,400కి పైగా ఓటర్లను కేటాయించారు. దాంతో కొన్ని పోలింగ్ కేంద్రాలు సాయంత్రం 4 గంటలకే ఖాళీ కాగా...పక్కనే ఉన్న కేంద్రాల్లో రాత్రి 9 గంటల వరకు పోలింగ్ జరుగుతూనే ఉంది. దీనిపైనే ఓటర్లు తీవ్ర నిరసన, అభ్యంతరం వ్యక్తంచేశారు. అత్యధిక ఓటర్లను కేటాయించిన పోలింగ్ కేంద్రాల వద్ద గంటలకొద్దీ జనాలు బారులుతీరి కనిపించారు. కొందరు క్యూలో నిల్చోలేక దండం పెట్టి వెనక్కి వెళ్లిపోయారు. పోలీసుల పర్యవేక్షణ సరిగ్గా లేకపోవడంతో ఆలస్యంగా వచ్చిన వారు మధ్యలో దూరిపోవడంతో గందరగోళం ఏర్పడింది. దీనిని నిరసిస్తూ మరికొందరు ఓట్లు వేయకుండానే వెళ్లిపోయారు. పోలింగ్ కేంద్రాలకు వచ్చిన వారితో పూర్తిగా ఓట్లు వేయించుకోవడంలో యంత్రాంగం విఫలమైంది.

ఎంపీ ఓటు వేసినప్పుడు ఆలస్యం

ప్రతిచోట ఎంపీ అభ్యర్థికి ఓటు వేసినప్పుడు బాగా ఆలస్యం జరిగింది. విశాఖ పార్లమెంటు బరిలో 33 మంది అభ్యర్థులు నిల్చొన్నారు. దాంతో అధికారులు మూడు ఓటింగ్ యంత్రాలను పెట్టాల్సి వచ్చింది. కాస్త అవగాహన కలిగినవారు రెండు, మూడు సెకండ్లలో ఓటు వేసేశారు. కానీ నిరక్షరాస్యులు, వృద్ధుల విషయంలోనే అధిక జాప్యం జరిగింది. మూడు ఈవీఎంలు ఒకటికి రెండుసార్లు చూడడం, ఆ తరువాత నిర్ణయం తీసుకొని బటన్ నొక్కడం వల్ల జాప్యం జరిగింది. ఎంపీ ఓటు వేయడానికే అత్యధికులు రెండు నిమిషాల సమయం తీసుకున్నారు. దాంతో పోలింగ్ ప్రక్రియ నత్తనడకన సాగింది. కొందరు ఆర్ఓలు చొరవ తీసుకొని త్వరత్వరగా ఓటర్లను బయటకు పంపించారు. మరికొందరు ఆర్ఓలు ఓటింగ్ ప్రక్రియ త్వరగా జరిపించాలనే దానిపై దృష్టిపెట్టలేదు. అన్ని నియోజకవర్గాల్లోను ఇలాంటి అధికారులు పెద్ద సంఖ్యలో ఉండడంతో కొంతమంది ఓటు హక్కు వినియోగించుకోకుండానే వెనక్కి వెళ్లిపోయారు.

గత ఎన్నికలతో పోల్చుకుంటే పెరిగిన చైతన్యం, భారీగా తరలివచ్చిన ఓటర్ల కారణంగా పోలింగ్ శాతం భారీగా పెరగాలి. కానీ అలా జరగలేదు. తొలిసారి పోలింగ్ కేంద్రాలకు వచ్చినవారు వెనక్కి వెళ్లిపోయారు. ఓటు వేయడానికి నాలుగు గంటలకు పైగా సమయం పట్టింది. భవిష్యత్తులోనైనా ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాల్సి ఉంది. ఇకపై జరిగే ఎన్నికలకు ఇంటి నుంచే ఓటు హక్కు వినియోగించుకునే సౌకర్యం కూడా అందుబాటులోకి తేవాలని అత్యధికులు కోరుతున్నారు. టెక్నాలజీ అందుబాటులో ఉండడం వల్ల ఇది సాధ్యపడుతుందని, ఎన్నికల నిర్వహణకు ఇన్ని వందల కోట్ల రూపాయల వ్యయం కూడా పెట్టాల్సిన అవసరం లేదని అంటున్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రభుత్వాలు ఆ దిశగా ఆలోచన చేయాల్సిన అవసరం ఉంది.

70.02% ఓటింగ్

... 5వ పేజీ తరువాయి

శాతం మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. గత ఎన్నికల్లో విశాఖ పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో 18,25,769 మందికి 12,28,070 (67.26 శాతం) మంది ఓటు హక్కు వినియోగించుకోగా ఈ పర్యాయం 3.85 శాతం ఓటింగ్ పెరిగింది.

2019 ఎన్నికలతో పోల్చితే...

జిల్లాల విభజన తరువాత విశాఖ జిల్లాలోని గల ఏడు అసెంబ్లీ స్థానాలు (భీమిలి, విశాఖ తూర్పు, విశాఖ దక్షిణ, విశాఖ ఉత్తర, విశాఖ పశ్చిమ, గాజువాక, పెందుర్తి...పాక్షికం) నియోజక వర్గాల్లో 20,12,373 మంది ఓటర్లు ఉన్నారు. ఈ ఏడు నియోజకవర్గాల్లో 2019 ఎన్నికల సమయంలో 18,81,678 మంది ఓటర్లు ఉన్నారు. అప్పుడు 66.24 శాతం ఓట్లు పోల్ కాగా ఈ పర్యాయం 70.02 శాతానికి పెరిగింది. గత ఎన్నికలతో పోల్చితే విశాఖ పశ్చిమ నియోజకవర్గంలో అత్యధికంగా 11.59 శాతం ఓటింగ్ పెరిగింది.

» గత ఎన్నికల్లో భీమిలి నియోజకవర్గంలో 73.9 శాతం ఓట్లు పోల్ కాగా ఈసారి 75.96 శాతం ఓటు హక్కు వినియోగించుకున్నారు. గత ఎన్నికతో పోల్చితే 2.06 శాతం ఓటింగ్ పెరిగింది. గత ఎన్నికలో విశాఖ తూర్పులో 64.93శాతం ఓటేయగా ఈసారి 68.64 శాతం పోలయ్యాయి. గతం కంటే 3.71 శాతం ఓటింగ్ పెరిగింది. దక్షిణ నియోజకవర్గంలో గత ఎన్నికల్లో 61.15 శాతంమంది ఓటు హక్కు వినియోగించుకోగా ఈసారి 63.42 శాతం ఓటేశారు. గత సారి కంటే 2.27 శాతం పెరిగింది. విశాఖ ఉత్తర నియోజకవర్గంలో 62.85 శాతం ఓటు వేయగా ఈసారి 64.63 శాతం ఓటు హక్కు వినియోగించుకున్నారు. గతసారి కంటే కేవలం 1.78 శాతమే పెరిగింది. పశ్చిమలో గత ఎన్నికల్లో 58.19 శాతం ఓటు వేయగా ఈ పర్యాయం 69.78 శాతం పోలింగ్ నమోదైంది. గతసారి కంటే 11.59 శాతం పెరిగింది. గాజువాక నియోజక వర్గంలో 2019 ఎన్నికల్లో 65.33 శాతం ఓటింగ్ నమోదు కాగా ఈ పర్యాయం 69.83 శాతం ఓటు వేశారు. గతసారి కంటే 4.5 శాతం పెరిగింది. అలాగే గత ఎన్నికల్లో పెందుర్తి నియోజకవర్గంలో 74.72 శాతం ఓటేయగా ఈ పర్యాయం 74.38 శాతం పోలింగ్ నమోదైంది. ఈ ఒక్క నియోజకవర్గంలో గతసారి కంటే 0.34 శాతం ఓటింగ్ తగ్గింది.

విశాఖ పార్లమెంటుకు 71.11 శాతం పోలింగ్

విశాఖ పార్లమెంటు నియోజకవర్గంలో 71.11 శాతం పోలింగ్ జరిగింది. మొత్తం 19,27303 మంది ఓటర్లు ఉండగా 13,70,484 మంది (71.11 శాతం) ఓటు హక్కు వినియోగించుకున్నారు. వీరిలో పురుషులు 948403 మందికి గాను 6,66,289 (70.25 శాతం) మంది, మహిళలు 9,78,785 కిగాను 7,04,154 (71.94శాతం), ఇతరులు 115కి 41 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు.

అంచనాల్లో అభ్యర్థులు

... 5వ పేజీ తరువాయి

పక్కనపెట్టి గత మూడు నెలలుగా ఎలా గెలవాలి? అనే అంశాలపైనే కసరత్తు చేసిన ఎంవీవీ వర్గం తాము తప్పకుండా గెలుస్తామని చెబుతున్నారు. పది వేల వరకు మెజారిటీ వచ్చే అవకాశం ఉంతెలిపారు. ఆయన తిరుమల వెళ్లినట్టు సమాచారం.

పశ్చిమ నియోజకవర్గంలో టీడీపీ అభ్యర్థి పెతకంశెట్టి గణబాబు విజయం తనదేనని ధీమాలో ఉన్నారు. మంగళవారం ఉదయం అంతా సమీక్షలు చేసుకొని సాయంత్రం నాయకులు, కార్యకర్తలు అందరినీ ఇంటికి పిలిపించుకొని కష్టపడి ఎన్నికల్లో పనిచేసిందుకు కతృజ్ఞతలు తెలిపి, వారికి విందు ఏర్పాటుచేశారు. వైసీపీ అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్ విజయంపై విశ్వాసంతో ఉన్నారు. తమకు కనీసం 20 వేల మెజారిటీ వస్తుందని ఆ పార్టీ వర్గీయులు చెబుతున్నారు.

విశాఖ ఉత్తర నియోజకవర్గంలో ఎవరికి వారే ధీమా వ్యక్తంచేస్తున్నారు. కూటమి అభ్యర్థి విష్ణుకుమార్‌రాజు తనకు 30 వేల నుంచి 35 వేల ఓట్ల మెజారిటీ వస్తుందని నమ్మకం ఉందన్నారు. వైసీపీ అభ్యర్థి కేకే రాజు అయితే తాను ముందు నుంచి 1.1 లక్షల ఓట్లను సాధించాలనే టార్గెట్‌తో పనిచేశానని వివరించారు. నియోజకవర్గంలో 1.86 లక్షల ఓట్లు ఉండగా, వైసీపీకి లక్ష ఓట్లు దాటి తెచ్చుకోవాలని కష్టపడ్డామని, బూత్‌ల వారీగా సమీక్షించినప్పుడు లక్ష్యానికి చేరువలో ఉన్నామని తేలిందన్నారు.

విశాఖ దక్షిణ నియోజకవర్గంలో కూటమి తరఫున పోటీ చేసిన జనసేన అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస యాదవ్ 30 వేల నుంచి 40 వేల ఓట్ల మెజారిటీతో గెలుస్తానని విశ్వాసం వ్యక్తంచేశారు. విజయంపై ఎటువంటి అనుమానం లేదని, అందుకే చాలారోజుల తరువాత కుటుంబంతో కలిసి ఇంట్లోనే ఉన్నానన్నారు. వైసీపీ అభ్యర్థి వాసుపల్లి గణేశ్‌కుమార్ మూడోసారి కూడా గెలుస్తాననే నమ్మకంతో ఉన్నారు.

గాజువాకలో టీడీపీ అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు జిల్లాలో అందరి కంటే ఎక్కువ మెజారిటీతో గెలుస్తారని ప్రచారం జరుగుతోంది. అక్కడ పోలైన ప్రతి వంద ఓట్లలో 60-65 ఓట్లు ఆయనకే పడ్డాయనే ప్రచారం జరుగుతోంది. పల్లా శిబిరం కూడా అదే అంచనాలతో ఉంది. వైసీపీ అభ్యర్థి గుడివాడ అమర్‌నాథ్ వర్గం ఎక్కడా పెదవి విప్పడం లేదు.

పెందుర్తిలో కూటమి తరఫున పోటీ చేసిన జనసేన అభ్యర్థి పంచకర్ల రమేశ్‌బాబు విజయంపై చాలా ధీమాగా ఉన్నారు. వైసీపీ ప్రభుత్వంపైనా, అభ్యర్థిపైనా ఉన్న ప్రజా వ్యతిరేకతే తమకు ప్లస్ పాయింట్‌గా మారిందని, ఇంకా కూటమి ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలు ఎక్కువ ఓట్లు వచ్చేందుకు దోహదపడ్డాయన్నారు. మంచి మెజారిటీతో గెలుస్తామన్నారు. వైసీపీ అభ్యర్థి అదీప్‌రాజ్ వర్గం మెజారిటీ ముఖ్యం కాదని, గెలవడం ఖాయమనే విశ్వాసం వ్యక్తం చేస్తోంది.

నగదు పంపిణీలో చేతివాటం

... 5వ పేజీ తరువాయి


రూ.1,500 పంచాల్సిందిగా చెబితే రూ.1,000, రూ.వెయ్యి చొప్పున పంచాలని డబ్బులు చేతికి ఇస్తే రూ.750, 900 చొప్పున ఇచ్చి మిగతాది జేబులో వేసుకున్నారని మరికొందరు అభ్యర్థులు వ్యాఖ్యానించినట్టు సమాచారం. ఏదిఏమైనా పోలింగ్ తమకు అనుకూలంగానే జరిగిందని, తమ విజయం తథ్యమని అభ్యర్థులందరూ ధీమా వ్యక్తంచేయడం విశేషం. తాము ఓటర్ల కోసం ఇచ్చిన డబ్బు అందరికీ సరిగా అందినట్టయితే మరిన్ని ఓట్లు వచ్చేవని అభిప్రాయపడినట్టు సమాచారం.

టెన్త్ సప్లిమెంటరీ హాల్ టికెట్లు విడుదల

అమరావతి, మే 14 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 24 నుంచి జరిగే పదో తరగతి సప్లిమెంటరీ పరీక్షలకు హాల్‌టికెట్లను అందుబాటులోకి తెచ్చినట్లు ప్రభుత్వ పరీక్షల విభాగం డైరెక్టర్ డి.దేవానందరెడ్డి తెలిపారు. విద్యార్థులు బుధవారం నుంచి హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చని, హెచ్ఎంల లాగిన్ నుంచి కూడా హాల్ టికెట్లు పొందవచ్చని సూచించారు.

కనకమహాలక్ష్మికి అష్టదళ పద్మారాధన

జగదాంబ కూడలి, మే 14: వన్‌టౌన్‌లోని బురుజుపేట కనకమహాలక్ష్మి అమ్మవారికి అష్టదళ పద్మారాధన సేవలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ప్రత్యేకంగా 108 స్వర్ణ పుష్పాలతో అమ్మవారి ఆది విగ్రహం అలంకరించి అర్చకులు అష్టదళ పద్మారాధన సేవలను భక్తి శ్రద్ధలతో చేశారు. ఉభయదాతలకు అవకాశం కల్పించి వారి చేతుల మీదుగా పూజలు జరిపించారు. అమ్మవారి దర్శనం కోసం భక్తుల క్యూలు కట్టారు. ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు. ప్రతి మంగళవారం నిర్వహించే ఈ పూజల్లో పాల్గొన దలచిన భక్తులు ఆలయ అధికారులను సంప్రదించి టిక్కెట్ రుసుం చెల్లించి పాల్గొనవచ్చునని ఆలయ ఈవో శ్రీనివాసులు తెలిపారు.


స్వర్ణపుష్పాల అలంకరణలో కనకమహాలక్ష్మి అమ్మవారు

రైల్వే లైను పనులు తనిఖీ

విశాఖపట్నం, మే 14: వాల్తేరు డివిజన్ పరిధిలోని లక్ష్మీపూర్ రోడ్డు, సింగారం, టికిరి మధ్య 21.750 కి.మీ మేర జరుగుతున్న డబ్లింగ్ లైను నిర్మాణ పనులను డీఆర్ఎం సౌరబ్‌ప్రసాద్ మంగళవారం తనిఖీ చేశారు. డబ్లింగ్ లైను ప్రాజెక్టులో భాగంగా కొత్తగా వేసిన పట్టాలు, వంతెనలు, 25టీ యాక్సిస్ లోడ్‌కు అనుగుణంగా నిర్మించిన వంపులను పరిశీలించారు. అనంతరం నిర్వహించిన స్పీడ్‌ట్రయిల్ విజయవంతమై పూర్తిస్థాయిలో రైళ్ల రాకపోకలను అనుమతి లభించడంపై సంతృప్తి వ్యక్తం చేశారు. డ బ్లింగ్ ప్రాజెక్టులో భాగంగా స్టేషన్ యార్డుల వద్ద కొత్త క్రాస్ ఓవర్లు, హై లెవెల్ ప్లాట్‌ఫామ్‌లు, బ్రిడ్జిలు నిర్మించారు. ఈ పర్యటనలో చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఏజీ.శ్రీనివాస్, చీఫ్ ఎలక్ట్రిల్ ఇంజనీర్ ఎం.సన్యాన్ వాలా, చీఫ్ బ్రిడ్జి ఇంజనీర్ వీఎస్‌కే. రాజ్‌కుమార్, చీఫ్ ఇంజనీర్ కన్‌స్ట్రక్షన్స్ అశోక్‌కుమార్, ఏడీఆర్ఎం సుధీర్‌కుమార్ గుప్తా, డిప్యూటీ చీఫ్ ఇంజనీర్ విష్ణుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

AJC CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, KONDAPALLI HEMALATHA (Old Name), W/o. Kondapalli Sivateja, resident of 27-3-151, Road No.5, Srinagar, Official Col, Gajuwaka, Visakhapatnam. Change my name from KONDAPALLI HEMALATHA (Old Name) to MUKKA HEMALATHA (New Name). Hence forth I am being called as MUKKA HEMALATHA (New Name), W/o. Kondapalli Sivateja for all purposes.
AJV_192816

VEHICLES FOR SALE

★ AP39 TV 4053 MAHINDRA BOLERO PIK-UP FB PS 1.7T XL MODEL-2021; AP35 W 2476 ASHOK LEYLAND 3116IL 8x2 BSIII MODEL 2012; AP39 QZ 6126 HONDA ACTIVA 6G MODEL 2022; Kanakadurga Finance Ltd, Narsipatnam, Cont.: 9959802666
AJV_183373

For Advertisement Contact :
9963231176
9966165093

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

భీమిలిలో 75.96 శాతం పోలింగ్

భీమునిపట్నం, మే 14: భీమిలి అసెంబ్లీ నియోజకవర్గంలో సోమవారం జరిగిన పోలింగ్‌లో అత్యధికంగా 75.96 శాతం పోలింగ్ నమోదయింది. నియోజకవర్గంలో మొత్తం ఓటర్లు 3,63,013 మంది వుండగా, వీరిలో 2,75,747 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. మొత్తం పురుష ఓటర్లు 1,78,090 మంది వుండగా, 1,35,301 మంది, మహిళా ఓటర్లు 1,84,908 మంది వుండగా, వీరిలో 1,40,446 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 2019లోజరిగిన ఎన్నికల్లో భీమిలి నియోజకవర్గంలో 73.90 శాతం పోలింగ్ జరిగింది. దీంతో ఈ సారి 2.06 శాతం పెరిగిందని అధికారులు తెలిపారు.

ఆనందపురంలో అత్యధికం

భీమునిపట్నం: భీమిలి నియోజకవర్గంలో సోమవారం జరిగిన ఎన్నికల్లో ఆనందపురం మండలంలో అత్యధికంగా 88.26 శాతం ఓటింగ్ జరిగింది. అత్యల్పంగా జీవీఎంసీ 45వ వార్డులో 65.22 శాతం ఓటింగ్ జరిగింది. ఆనందపురం మండలంలో మొత్తం ఓటర్లు 51,354 మంది వుండగా, వీరిలో 45,325 మంది ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకున్నారు. 45వ వార్డులో 6,075 మందికి గాను 3,962 మంది ఓటు వేశారు. పద్మనాభం మండలంలో 42,145 ఓటర్లుండగా, 36,561 మంది ఓటు వేయడంతో 86.75 శాతం పోలింగ్ నమోదయింది. భీమిలి మండలంలో మొత్తం ఓటర్లు 36,586 మంది వుండగా, 31,408 మంది ఓటు వేయగా, 85.85 శాతం పోలింగ్ జరిగింది. జీవీఎంసీ ఒకటో వార్డులో 15,737 మంది ఓటర్లకు 11,450 మంది ఓటు వేశారు. 72.76 శాతం నమోదైంది. రెండో వార్డులో 16,803 మందికి 12,906 మంది ఓటు వేయగా 76.81 శాతం, మూడో వార్డులో 15,068 మందికి 10,387 మంది ఓటు వేయడంతో 68.93 శాతం, నాల్గో వార్డులో 18,226 మందికి 14,304 మంది ఓటు వేయగా, 78.48 శాతం, ఐదో వార్డులో 33,755 మందికి 23,689 మంది ఓటు వేయగా, 70.18 శాతం, ఆరో వార్డులో 41,391 మందికి 27,439 మంది ఓటు వేయగా 66.29 శాతం, ఏడో వార్డులో 35,408 మందికి 23,548 మంది ఓటు వేయడంతో 66.50 శాతం, ఎనిమిదో వార్డులో 22,740 మందికి 15,842 మంది ఓటు వేయగా, 69.67 శాతం, 14వ వార్డులో 1,550 మందికి 1,037 మంది ఓటు వేయగా 66.90 శాతం, 15వ వార్డులో 3,067 మందికి 2,021 మందితో 65.90 శాతం, 89వ వార్డులో 7,921 మందికి 5,596 మంది 70.65 శాతం, 98వ వార్డులో 15,187 మందికి 10,270 మంది ఓటు వేయగా 67.62 శాతం పోలింగ్ నమోదయింది. నియోజకవర్గంలో అత్యధికంగా 75.96 శాతం పోలింగ్ జరగడం ఏ పార్టీకి అనుకూలమని రాజకీయ విశ్లేషకులు చర్చించుకుంటున్నారు.

మానవీయ విలువలపై కార్యశాల ప్రారంభం

ఎంవీపీ కాలనీ, మే 14: భాషాభ్యసన ద్వారా మానవీయ విలువలను పెంపొందివచ్చనే అంశంపై ఏడు రోజుల కార్యశాల మంగళవారం ఎంవీపీ కాలనీలోని గాయత్రీ విద్యాపరిషత్ ప్రాంగణంలో ప్రారంభమయింది. హిందీ, తెలుగు విభాగాలు సంయుక్తంగా నిర్వహించే ఈ కార్యక్రమానికి అధ్యక్షులుగా ఆచార్య కె.ఎస్. బోస్ వ్యవహరించారు. చదువు, ఉద్యోగం ధన సంపాదనకు మాత్రమే కాదని, నిత్యజీవితంలో ఉన్నత విలువల కోసం కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు. యూజీ కోర్సుల డైరెక్టర్ ఆచార్య అయ్యంగారి ఆనంద్ మాట్లాడుతూ నైతిక ప్రవర్తన మెరుగుపడాలంటే భాషలే శరణ్యమని, వ్యక్తిత్వ నిర్మాణంలో భాష కీలక పాత్ర వహిస్తుందన్నారు. డాక్టర్ వారణాసి వేంకటేశ్వరశర్మ, డాక్టర్ కె.అనిత, డాక్టర్ ఎ.సాయిబాల తదితరులు ప్రసంగించారు.

వీధి దీపాలు వెలగక అంధకారం

ఆరిలోవ, మే 14: ఆరిలోవలోని పలు ప్రాంతాలలో సోమవారం నుండి వీధిలైట్లు వెలగడం లేదు. దీంతో చాలా ప్రాంతాలు గాఢాంధకారంలో మునిగిపోయాయి. ప్రధానంగా పెదగదిలి కొండవాలు ప్రాంతంలోగల పలు కాలనీలలో వీధిలైటు్లు వెలగ లేదు. ఈ ప్రాంతం అంతా కొండవాలు కావడం, చీకటి రాజ్యమేలుతుండడంతో విష పురుగులు ఇళ్లలోకి చేరుతున్నాయని స్థానికులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. వీధికుక్కలు ద్విచక్ర వాహన చోదకుల వెంటపడుతున్నాయని, ఫలితంగా ప్రమాదాలు జరుగుతున్నాయంటున్నారు. అసలే చీకటి రాత్రులు కావడంతో బయటకు వచ్చేందుకు స్థానికులు భయపడే పరిస్థితులు నెలకొన్నాయని, జీవీఎంసీ విద్యుత్ అధికారులు తక్షణం స్పందించి, వీధి దీపాలు వెలిగేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

సినిమా గైడ్

- **బాక్:** జగదాంబ, శ్రీరామ, శ్రీకన్య, శ్రీలక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), సుకన్య (గోపాలపట్నం), లక్ష్మీ (గాజువాక)
- **ఆ ఒక్కటి అడక్కు:** మెలోడీ, సంగం, కిన్నెర, గోకుల్, ఊర్వశి (కంచరపాలెం), నరసింహ (గోపాలపట్నం), లిఖిత(శ్రీహరిపురం), శ్రీకన్య-2 (గాజువాక), శ్రీకన్య సినీపోలీస్ , దుర్గ, (మధురవాడ).
- **ప్రసన్నవదనం:** శరత్, వెంకటేశ్వర-1, శ్రీలక్ష్మీనరసింహ-2 (104 ఏరియా), సౌజన్య (గోపాలపట్నం),
- **శబరి:** వెంకటేశ్వర.
- **రత్నం:** అన్నపూర్ణ (కూర్మన్నపాలెం), అరుణ (పెదగంట్యాడ), నటరాజ్ (పెందుర్తి), సీతారామయ్య (పరవాడ), రాములమ్మ (తగరపువలస)
- **గీతాంజలి మళ్ళీ వచ్చింది:** రమాదేవి, మౌర్య (గోపాలపట్నం), నటరాజ్-2 (పెందుర్తి), సప్తగిరి (తగరపువలస)
- **ది ఫ్యామిలీ స్టార్:** కామేశ్వరి, శ్రీనరసింహ (గోపాలపట్నం)
- **టిల్లు స్క్వేర్:** శారద, మోహిని (గాజువాక),
- **గాడ్జిల్లా వర్సెస్ కాంగ్:** శ్రీవెంకటేశ్వర

రైతు బజార్‌లో ధరలు (కిలో/ రూ.ల్లో)

ఉల్లిపాయలు 25, టమాటా 21, వంకాయలు (తెలుపు) 20, వంకాయలు (నలుపు) 20, బెండకాయలు 38, పచ్చిమిర్చి 50, కాకరకాయలు 34, బీరకాయలు 44, ఆనపకాయ 20, కాలీఫ్లవర్ 34, క్యాబేజి 26, క్యారెట్ 36, దొండకాయలు 27, బంగాళదుంపలు 27, అరటికాయ (పె)6, మునక్కాడలు (కిలో) 34, అల్లం (పాతది) 150, బరబాటి 50, ముల్లంగి 42, నిమ్మకాయలు (కిలో) 98, గోరుచిక్కుడు 36, దోసకాయలు 24, వెల్లుల్లి (పెద్దవి) 185, కొబ్బరికాయ (పెద్దది) 23, బీన్స్ (పెన్సిల్) 70, పొటల్స్ 42, కీరదోస 30, కాప్సికమ్ 60, పొట్లకాయ (పెద్దది) 20, చేమదుంపలు 44, చిలగడదుంపలు 42, కంద 66, దేముడు చిక్కుడు 52, కొండఉసిరి 90, కరివేపాకు (కిలో) 40, కొత్తిమీర (పెద్దకట్ట) 20, పుదీన (కట్ట) 5, చుక్కకూర (కట్ట) 3, పాల కూర (కట్ట) 3, తోటకూర (కట్ట) 3, మామిడికాయలు 40, బూడిద గుమ్మడికాయ 28, కర్రపెండలం 24, మామిడి అల్లం 70, బొప్పాయి 38, జామకాయలు (కిలో) 40.

కోడిగుడ్లు (నెక్)

(వంద - రూ.లలో)

విశాఖపట్నం	550
విజయనగరం	554
శ్రీకాకుళం	554

చికెన్ ధరలు

బ్యాగ్

రైతు ధర	--	130
ఫారం ధర	--	150
విత్ స్కిన్	--	270
స్కిన్‌లెస్	--	280

మరికొన్ని సిటీ వార్తలు | పేజీ[లో..



మధురవాడ సమీపంలో ఓ ఇంటిపై పెంచిన తీగ మొక్కలు



తీగ మొక్కలతో పాటు ఇంటిని నందనవనంగా మార్చిన దృశ్యం

తీగ మొక్కలతో చల్లదనం

- ఎండ తీవ్రత నుంచి ఉపశమనం
- ఆసక్తి చూపుతున్న నగరవాసులు

మధురవాడ, మే 14: ఎండల తీవ్రత రోజు రోజుకి పెరుగుతోంది.. ఇలాంటి సమయంలో ఇంటి చుట్టూ పచ్చని మొక్కలు, తీగలు ఉంటే కనీసం నాలుగు డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు తగ్గనున్నట్టు పరిశోధనలు వెల్లడిస్తున్నాయి. కాంక్రీట్ జంగిల్‌గా మారుతున్న నగరాల్లో పచ్చదనం కోసం కుండీల్లో మొక్కలు పెంచుకుంటున్నారు. అవకాశం ఉంటే ఇంటి చుట్టూ ఖాళీ స్థలంలో పాకే తీగలు (క్రీపర్లు) వేసుకుంటే అవి నేరుగా మేడపైకి ఎగపాకి వేసవిలో చల్లదనాన్ని ఇస్తాయి. దీనివల్ల ఉష్ణోగ్రతలు తగ్గుతాయి. వేసవిలో ఏసీలు, కూలర్లు ఎంత వినియోగించినా అవి ఉపయోగించినపుడు మాత్రమే చల్లగా ఉంటుంది. తరువాత యథాస్థితే. అదే సహజసిద్ధంగా పెంచుకున్న మొక్కలు, లతలు, తీగలు అయితే చల్లదనంతో పాటు అవసరమైన ప్రాణవాయువును అందిస్తాయి. ఇళ్లపైకి ఎగబాకే తీగలు, లతలు (క్రీపర్లు) ఇప్పుడు అన్ని నర్సరీల్లో లభ్యమవుతున్నాయి. అతి తక్కువ ధరలకే అందుబాటులో ఉన్నాయి. వీటిని సులభంగా పెంచుకోవచ్చు. ఈ వేసవి నుంచే పెంపకం ప్రారంభిస్తే వచ్చే ఏడాదికి మీ ఇల్లంతా చల్లగా మారడం ఖాయం.

భారీ మెజారిటీతో గెలుస్తున్నాం: గంటా

భీమునిపట్నం, మే 14: భీమిలి అసెంబ్లీ నియోజకవర్గంలో అత్యధిక మెజారిటీతో గెలువబోతున్నామని కూటమి అభ్యర్థి గంటా శ్రీనివాసరావు ప్రకటించారు. మంగళవారం ఉదయం నుంచి సాయంత్రం వరకూ ఎన్నికల్లో ఓటింగ్ సరళిపై ఆయన మండలాలు, వార్డు నాయకులు, పార్టీ ఏజెంట్‌లతో బూత్‌ల వారీగా సమీక్షించారు. అనంతరం, రాత్రి విలేకరులతో ఆయన మాట్లాడుతూ 2014లో ఇక్కడ తనకు వచ్చిన 37,500కన్నా ఎక్కువ మెజారిటీతో ఈ ఎన్నికల్లో రికార్డును బ్రేక్ చేయనున్నామని ఆనందంగా ప్రకటించారు. సిటీ వార్డులు, గ్రామీణ ప్రాంతాల ఓటర్లులో తాము ఊహించిన దానికంటే ఓటర్లు అత్యంత ఉత్సాహంతో ఓటు వేశారని, ఇది ఒక్క భీమిలి నియోజకవర్గమేకాదని, రాష్ట్ర వ్యాప్తంగా ఓటర్లు ఉత్తేజవంతంగా ఓటింగ్‌లో పాల్గొన్నారని ఆయన అభిప్రాయపడ్డారు. దీంతో రాష్ట్రంలో అత్యధిక స్థానాలలో కూటమి అభ్యర్థులు విజయదుంధిబి మోగించి చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయడం తథ్యమన్నారు. ప్రధాని మోదీ నాయకత్వం, చంద్రబాబునాయుడు విజన్, పవన్ కల్యాణ్ ఛరిష్మాతో పాటు, అధికార పార్టీ అభ్యర్థిపై తీవ్ర వ్యతిరేకత, తన పట్ల సానుకూలత తనకు మంచి మెజారిటీ తెచ్చిపెట్టబోతున్నాయన్నారు. రాష్ట్రంలో నమోదైన భారీ పోలింగ్ తమ కూటమికి అనుకూలంగా ఫలితాలనివ్వనున్నాయన్నారు. వైసీపీకి ఈసారి రెండంకెల స్థానాలు కూడా దక్కకపోవచ్చన్నారు. జూన్ 4న జగన్‌మోహన్‌రెడ్డి రాజీనామా, జూన్ 9న చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం ఖాయమన్నారు. అధికార పార్టీ చాలా ప్రాంతాలలో కవ్వింపు చర్యలకు పాల్పడినప్పటికీ, పార్టీ శ్రేణులు సంయమనం పాటించి ఎన్నికలు శాంతియుతంగా జరగడానికి సహకరించారని ప్రశంసించారు. మొదటి నుంచి తాను కోరుకున్నట్టే భీమిలి మెజారిటీ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిధ్వనిస్తుందనడంలో సందేహం లేదన్నారు. అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి కోరాడ రాజబాబు, జనసేన నాయకులు శాఖరి శ్రీనివాస్, బీజేపీ కన్వీనరు కంటుభుక్త రామానాయుడు తదితరులు పాల్గొన్నారు.

కొమ్మాది: సార్వత్రిక ఎన్నికల పోలింగ్ సరళిపై కూటమి అభ్యర్థి గంటా శ్రీనివాసరావు వార్డు, మండలాల నాయకులతో సమీక్ష నిర్వహించారు. పోలింగ్‌శాతం, సరళిపై విశ్లేషణ జరిపారు. తెలుగుదేశం పార్టీకి పడిన ఓట్ల అంచనా, మెజారిటీ తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఐదో వార్డులో 70 శాతం, 6వవార్డులో 65శాతం, 7వవార్డులో 66శాతం, 8వవార్డులో 67శాతం పోలింగ్ జరిగినట్లు నాయకులు గంటాదృష్టికి తీసుకువచ్చారు. వార్డు అధ్యక్షులు నాగోతి సత్యనారాయణ, దాసరి శ్రీనివాస్, పిళ్లా నరసింగరావు, నేతలు మొల్లి లక్ష్మణరావు, వాండ్రాసి అప్పలరాజు, గొరె గురునాథ్, పోతిన రఘు, తదితరులు పాల్గొన్నారు.

ఇస్కాన్‌లో సనాతన ధర్మ బోధకుల సమావేశం



ఐఐవైసీ చైర్మన్ సుందర్‌గోపాల్ ప్రభు ఆధ్యాత్మిక ప్రసంగం

సాగర్‌నగర్, మే 14: ప్రపంచ సనాతన ధర్మ బోధకుల మూడురోజుల సమావేశాలు సాగర్‌నగర్ ఇస్కాన్ మందిరంలో మంగళవారం ప్రారంభమయ్యాయి. సమావేశాలకు హాజరైన ఇస్కాన్ ఇండియా యూత్ కౌన్సిల్ (ఐఐవైసీ) ఛైర్మన్ సుందర్‌గోపాల్ ప్రభు సనాతన ధర్మ బోధకులను ఉద్దేశించి మాట్లాడారు. సాధు పురుషులతో క్షణకాలం సమయం గడిపినా జీవితం సార్ధకత సాధిస్తుందన్నారు. మూడురోజులు పాటు ఈ అవకాశం కలగడం భక్తుల అదృష్టమన్నారు. ప్రపంచ దేశాలు సనాతన ధర్మం వైపు అడుగులు వేస్తున్నాయన్నారు. హరినామ సంకీర్తన, కమల లోచన ప్రభు భక్తులకు భాగవత ప్రవచనం చేసారు. సనాతధర్మాన్ని బోధిస్తున్న సుమారు 200 మంది ఆధ్యాత్మిక యువ సాధుపురుషులు, వరిష్టసన్యాసులు సమావేశాలలో పాల్గొన్నారు. తెల్లవారుజామున 4.30 గంటలకు పూజా కార్యక్రమాలు ప్రారంభమై సాయంత్రం 9 గంటలకు ముగిశాయి. సమావేశాలకు ఇస్కాన్ అధ్యక్షుడు సాంబదాస్, మాతాజీ నితాయిసేవనులు సారథ్యం వహించారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి



కృష్ణవేణి మృతదేహం

మల్కాపురం, మే 14: డాక్‌యార్డు వద్ద సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన మహిళ మంగళవారం మృతి చెందింది. మల్కాపురం పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. అల్లిపురానికి చిట్బూరి కృష్ణవేణి (45) డాక్‌యార్డులో కాంట్రాక్టు కార్మికులిగా పని చేస్తుంది. సోమవారం ఎన్నికల్లో ఓటు వేశాక డాక్‌యార్డులోకి వెళుతుండగా సింధియా వైపు మోటర్ బైక్‌పై వస్తున్న అవినాశ్ అనే వ్యక్తి ఆమెను ఢీకొనడంతో తీవ్రంగా గాయపడింది. ఈ మేరకు ఆమెను కేజీహెచ్ తరలించగా మంగళవారం ఉదయం చికిత్స పొందుతూ మృతి చెందింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

భీమిలిలో వైసీపీ జెండా ఎగురుతుంది: ముత్తంశెట్టి

భీమునిపట్నం, మే 14: భీమిలి అసెంబ్లీ నియోజవర్గంలో అత్యధిక మెజారిటీతో వైసీపీ జెండా ఎగురవేయనున్నామని సిట్టింగ్ ఎమ్మెల్యే, వైసీపీ అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాసరావు ప్రకటించారు. మంగళవారం క్యాంప్ కార్యాలయంలో సోమవారం జరిగిన ఓటింగ్ సరళిపై నియోజకవర్గంలోని పార్టీ బూత్ ఏజెంట్‌లు, నాయకులనుంచి రాత్రి వరకూ సమీక్షించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వంలో పేదలకు జరిగిన న్యాయం వల్లే ప్రతీ గ్రామంలోను, పట్టణాల్లోను అత్యధికంగా ప్రజలు కదిలివచ్చారన్నారు. ఈ నియోజకవర్గంలో కూడా గతంలో కన్నా ఎక్కువ శాతం పోలింగ్ నమోదవడానికి కూడా కారణం అదేనన్నారు. ప్రతీ పేద, మధ్య తరగతి ప్రజలు బారులు తీరి ఎండలను కూడా పక్కన పెట్టి ఓట్లు వేయడం కలిసివచ్చిందన్నారు. ఈ నేపథ్యంలో తనకు భారీ మెజారిటీ లభిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. వైసీపీ ప్రభుత్వం వల్ల లబ్ధిపొందిన ప్రతీ కుటుంబం కదిలి వచ్చి ఓట్లు వేశారన్నారు. భీమిలిలో రెండోసారి విజయదుందుభి మోగించనున్నామని, విజయోత్సవం నిర్వహించేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.

'తూర్పు'లో 68.64 శాతం పోలింగ్

▸▸ గత ఎన్నికల కంటే 3.71 శాతం అధికం

విశాఖపట్నం, మే 14 (ఆంధ్రజ్యోతి): విశాఖ తూర్పు నియోజకవర్గంలో ఎక్కువ మంది ఓటర్లు చైతన్య వంతులే. అయినా నియోజకవర్గంలో 68.64 శాతం మాత్రమే ఓటింగ్ నమోదయింది. 2019తో పోల్చితే కేవలం 3.71శాతమే పెరిగింది. మొత్తం 2,92,206 ఓటర్లలో 2,00,563 (68.64శాతం) ఓటు వేశారు. వీరిలో పురుషులు1,42,540కి 96,224మంది, మహిళలు 149,646కు 104324మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. అయితే ఓటర్లకు పోలింగ్ బూత్‌లు దగ్గరగా ఉన్నా 32శాతం వరకు ఓటుకు దూరంగా ఉన్నారు. ఇందుకు అనేక కారణాలున్నాయని అటు రాజకీయపార్టీలు, ఇటు ఓటర్లు వ్యాఖ్యానించారు. ప్రధానంగా ఓటర్లకు సౌకర్యంగా ఉండేందుకు పలుచోట్ల పోలింగ్ బూత్‌ల ఏర్పాటులో అధికారులు విఫలమయ్యారని చెబుతున్నారు. పెదజాలారిపేట, తోటగరువు, నౌకానగర్, ఆదర్శనగర్, ఇసుకతోట, ఎంవీపీకాలనీలో సెక్టార్-1లో ఎన్‌ఆర్ఐ కళాశాలల్లో ఇరుకుగదుల్లో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటుచేశారు. ఏయూ ఇంజనీరింగ్ కళాశాలలో ఇరుకుగదులను ఎంపిక చేయడంతో ఓటు వేసేందుకు ఓటర్లు ఉక్కపోతతో అసహనానికి గురై కొందరు వెనుదిరిగారు. పెదజాలారిపేటలో సామాజిక భవనంలో ఏర్పాటుచేసిన బూత్‌లో ఓటర్లు ఎండలో గంటలకొద్దీ నిల్చుని తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఎంవీపీకాలనీ జీవీఎంసీ పాఠశాలలో మూడు బూత్‌లు ఏర్పాటుచేయడంతో, పోలింగ్ నిర్దేశించిన సమయంకంటే ఎక్కువ సమయం సాగింది. దీంతో క్యూలైన్లలో నిల్చునే ఓపిక నశించిన చాలామంది ఓటర్లు అసహనానికి గురై ఓటు వేయకుండానే తిరిగి ఇళ్లకు పోయారు. పోలింగ్‌బూత్‌లను విశాలమైన భవనాల్లో ఏర్పాటు చేయలేకపోయారని రాజకీయ పార్టీలు తప్పుబడుతున్నాయి. ప్రతిసారీ ఎన్నికల్లో పెదజాలారిపేట ఓటర్లకు అక్కడే ఉన్న పాఠశాలలు సరిపోవడంలేదు. సమీపంలో ఉన్న మరోచోట ఏర్పాటుచేయనందున సోమవారం రాత్రి 10.30 గంటల వరకు పోలింగ్ జరిగింది. కాగా సోమవారం సాయంత్రం ఆరుగంటల తరువాత ఆరిలోవ, పెదజాలారిపేట, కృష్ణాకళాశాల, ఏయూ ఇంజనీరింగ్ కళాశాలల్లో బూత్‌లలో ఓటింగ్ జరిగింది. ఈ సమయంలో వర్షం కురవడంతో పలువురు ఓటర్లు వెనుదిరిగారు. ఇంకా ఉదయం గంట నుంచి రెండుగంటలపాటు కొన్నిచోట్ల ఈవీఎంలు పనిచేయలేదు. ఒకేచోట రెండు మూడు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటుచేసిన అధికారులు ఒక కేంద్రం 1000కి మించి ఓటర్లు, మరో కేంద్రంలో 500, ఇంకొక కేంద్రంలో 700 మంది ఓటర్లు ఉన్నారు.దీంతో తక్కువ ఓట్లున్న చోట సాయంత్రం నాలుగు గంటలకే పోలింగ్ పూర్తికాగా 1000కు మించి ఉన్నచోట రాత్రి ఎనిమిది దాటిన వరకు పోలింగ్ జరిగింది.

ఘనంగా రఘురామకృష్ణంరాజు జన్మదిన వేడుకలు



పీఎంపాలెంలో వేడుకలు నిర్వహిస్తున్న తెలుగుదేశం పార్టీ నాయకులు

కొమ్మాది, మే 14: తెలుగుదేశం పార్టీ నాయకుడు, నరసాపురం ఎంపీ, ఉండి కూటమి అభ్యర్థి రఘురామకృష్ణంరాజు జన్మదిన వేడుకలను మంగళవారం పీఎంపాలెం కాలనీలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకుడు, మధురవాడ అసోసియేషన్ అధ్యక్షుడు పోతిన శివ మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి తప్పుడు నిర్ణయాలపై నిర్భయంగా పోరాటం సాగించి, పోరాట పటిమగల నాయకుడిగా రఘురామకృష్ణంరాజు చరిత్రలో నిలిచిపోయారన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోవార్డు జనసేన అధ్యక్షుడు సంతోష్‌నాయుడు, రంగరాజు, అధికసంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

రెడ్డిపల్లి, శేరిఖండంలో దాహం కేకలు

▸▸ రోడ్డు విస్తరణతో దెబ్బతిన్న నీటి పైపులైను
▸▸ మందకొడిగా పునరుద్ధరణ పనులు
▸▸ ఏడాదిగా తాగునీటి కష్టాలు



రెడ్డిపల్లిలోని రక్షిత నీటి పథకం



మంచినీటి పైపులైను పునరుద్ధరణ పనులు చేస్తున్న దృశ్యం

పద్మనాభం, మే 14: మండలంలోని రెడ్డిపల్లి, శేరిఖండం గ్రామాల్లో దాహం కేకలు మిన్నంటుతున్నాయి. పద్మనాభం - రెడ్డిపల్లి రోడ్డు విస్తరణ పనుల్లో తాగునీటి పైపులైను దెబ్బతినడంతో ఈ పరిస్థితి నెలకొంది. ఏడాదిగా పైప్‌లైను పునరుద్ధరణ పనులు కొనసాగుతుండడంతో రెడ్డిపల్లితో పాటు శేరిఖండం గ్రామస్తులు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డు విస్తరణలో భాగంగా రెడ్డిపల్లి గ్రామంలోని రోడ్డు పక్కన ఉన్న మెగా రక్షిత మంచినీటి పథకం పైపులైను దెబ్బతిన్నది. దీంతో ప్రత్యామ్నాయ లైను వేయడానికి ఆర్‌అండ్‌బీ అధికారులు ప్రతిపాదనలు తయారు చేసి పనులు పూర్తి చేయించడంలో తాత్సారం చేస్తుండడంతో ప్రజలకు తాగునీటి వెతలు తప్పడం లేదు. ప్రతి ఇంటికి తాగునీటి సరఫరాకు ఈ గ్రామంలో పైపులైన్లు ఉన్నా ప్రధాన పైపులైను రోడ్డు విస్తరణలో పోయింది. గత వేసవి కంటే ముందే ఈ పైపులైను పనులు చేపట్టాల్సి ఉన్నా.. ఇప్పటికీ పూర్తి చేయలేదు. దీంతో రోడ్డు విస్తరణ పనులు నిలిచిపోవడంతో పాటు పైపులైను పనులు కూడా నత్తనడకన సాగుతున్నాయి. 2021లో మార్చి 29న రోడ్డు విస్తరణ పనుల కోసం ప్రస్తుత ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు భూమి పూజ చేశారు. ఆ సమయంలో ఆరు నెలల్లో రోడ్డు విస్తరణ పూర్తి చేస్తామని ప్రకటించినా మూడేళ్లయినా నేటికీ పూర్తి కాలేదు. సరికదా రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా చేపట్టాల్సిన పైపులైను పనులు కూడా మందకొడిగా సాగుతున్నాయి. దీనిపై శేరిఖండం సర్పంచ్, రెడ్డిపల్లి ఉప సర్పంచ్ మండల సర్వసభ్య సమావేశాల్లో అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా సమస్య పరిష్కారం కాలేదు. కనీసం ఈ వేసవి నాటికి కూడా ప్రజలకు తాగునీరు అందించకపోతే ఎలాగని పలువురు ప్రశ్నిస్తున్నారు. తాగునీటి కోసం అక్కడక్కడ ఉన్న బోర్లు, తెలిసిన వారి ఇంటి గొట్టపు బావులపై ఆధార పడాల్సి వస్తోందని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనీసం ఈనెలాఖరు నాటికి అయినా పైప్‌లైన్ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి తాగునీటి సరఫరాను పునరుద్ధరించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

నేత్రపర్వంగా అప్పన్న నిత్యకల్యాణం



కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

సింహాచలం, మే 14: వరాహలక్ష్మీనృసింహస్వామికి మంగళవారం ఆర్జిత నిత్యకల్యాణం నేత్రపర్వంగా సాగింది. వేకువజామున సుప్రభాత సేవతో మేల్కొలిపి ప్రభాతారాధనలు యథావిధిగా జరిపారు. ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని భూదేవి, నీలాదేవి సమేతంగా ప్రత్యేక వేదికపై అధిష్ఠింపజేశారు. ప్రత్యక్షంగా పాల్గొన్న భక్తుల గోత్రనామాలతో సంకల్పించి విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనములు జరిపి షోడశోపచారాలు సమర్పించారు. పాంచరాత్రాగమ శాస్త్ర విధానంలో కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణలు చేసి కన్యావరుణలు, మధుపర్క ప్రాశనము, పాదప్రక్షాళనములు జరిపి వేదమంత్రాలు, మంగళవాయిద్యాల నడుమ జీలకర్రా బెల్లం, మాంగళ్య సమర్పణలు కావించి అక్షితారోపణము వేడుకను నిర్వహించారు. మంత్రపుష్పం, కర్పూర నీరాజనాలిచ్చి భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు

పెరుగుతున్న అప్పన్న వార్షికాదాయం

సింహాచలం, మే 14: వరాహలక్ష్మీనృసింహస్వామి దర్శనానికి కొవిడ్-19 తరువాత భక్తుల తాకిడి గణనీయంగా పెరుగుతోంది. ఈ క్రమంలో ఖజానాకు వచ్చే వార్షిక ఆదాయంలో వృద్ధి కనిపిస్తోంది. దేవస్థానం రికార్డుల ప్రకారం 2021-22 ఆర్థిక సంవత్సరంలో హుండీలలో భక్తులు నగదు రూపంలో సమర్పించిన మొక్కుబడులు ద్వారా రూ.18.1 కోట్ల ఆదాయం లభించగా, 2022-23 సంవత్సరంలో వార్షిక హుండీ ఆదాయం సుమారు 35 శాతం పెరిగి రూ.24.54 కోట్లు లభించగా, 2023-24 ఆర్థిక సంవత్సరంలో హుండీ ఆదాయం రూ.25.63 కోట్లుకు చేరింది. శ్రీఘ్రదర్శనం రూ.100 టికెట్లు, అతి శ్రీఘ్రదర్శనం రూ.300ల టికెట్ల విక్రయాల ద్వారా 2021- 22 ఆర్థిక సంవత్సరంలో 14.69కోట్లు మాత్రమే ఆదాయం లభించగా, 2022-23లో 26.82కోట్లు, 2023-24లో రూ.30.78కోట్లు లభించింది. ప్రసాదాల విక్రయాల ద్వారా ఖజానాకు 2021-22లో రూ.12.29 కోట్లు, 2022-23లో రూ.17.16కోట్లు, 2023-24లో రూ.17.59కోట్లు ఆదాయం సమకూరగా, దేవస్థానానికి రవాణా రంగం ద్వారా 2021 -22లో రూ.2.51కోట్లు, 2022-23లో రూ.3.83కోట్లు, 2023-24లో 3.68కోట్లు ఆదాయంలభించింది. స్వామి వారికి భక్తులు సమర్పించిన తలనీలాలను బహిరంగ వేలం ద్వారా విక్రయించడంతో ఖజానాకు రెండేళ్లుగా సుమారు రూ.10 కోట్లు పైగా ఆదాయం లభించింది. మొత్తమ్మీద 2021-22లో రూ.68.15 కోట్లు, 2022-23లో రూ.105.65 కోట్లు, 2023-24లో రూ.109.12కోట్ల ఆదాయం నమోదయింది.

ఎస్సీ, ఎస్టీ యువతకు ఉచిత ఉపాధి కోర్సులు

కంచరపాలెం, మే 14 : కంచరపాలెం బాలికల ఐటీఐ ప్రాంగణంలోని నేషనల్ కెరీర్ సర్వీస్ సెంటర్ ఆధ్వర్యంలో జూలై ఒకటో తేదీ నుంచి ప్రారంభంకానున్న ఉచిత ఉపాధి కోర్సులకు ఎస్టీ, ఎస్సీ కులాలకు చెందిన అభ్యర్థులనుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. ఈ మేరకు సబ్‌రీజనల్ ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ శ్యాంసుందర్ నిట్టల కోర్సుల వివరాలను మంగళవారం వెల్లడించారు. కేంద్ర ఉపాధి, లేబర్ డిపార్టుమెంట్ ఆధ్వర్యంలో ఈ శిక్షణను ఏడాది పాటు ఉచితంగా అందించనున్నట్టు పేర్కొన్నారు. కాంపిటేటివ్ ఎగ్జామ్స్, వివిధ కంప్యూటర్ కోర్సుల్లో శిక్షణను అందించనున్నారు. శిక్షణ కాలంలో ఎంపికైన వారికి నెలకు రూ.వెయ్యి స్టైఫండ్‌ను అందించనున్నారు. అర్హులు దరఖాస్తులను ఆన్‌లైన్ ద్వారా చేసుకోవచ్చును. అభ్యర్థుల వయస్సు జూలై ఒకటో తేదీ నాటికి 30 ఏళ్ల ఉండాలి. ఆసక్తి, అర్హత గల యువత నేషనల్ కెరీర్ సర్వీస్ సెంటర్‌లో సంప్రదించాలని ఆయన సూచించారు. దరఖాస్తు గడువు జూన్ 15తో ముగియనున్నది.

జూలో 21 నుంచి వేసవి శిబిరం

ఆరిలోవ, మే 14: ఇందిరాగాంధీ జంతు ప్రదర్శనశాలలో ఈనెల 21 నుంచి జూన్ ఒకటో తేదీ వరకు రెండు విడతలుగా వేసవి శిబిరం నిర్వహించనున్నట్టు క్యూరేటర్ డాక్టర్ నందనీ సలారియా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ క్యాంపులో పాల్గొనదలచిన వారు రూ.500 చెల్లించి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని తెలిపారు. ఐదు సంవంత్సరా వయసు నుంచి 18 సంవత్సరాల వయసు వరకు బాలబాలికలు ఈ శిబిరంలో పాల్గొనవచ్చునని తెలిపారు. ఐదు నుంచి 11 సంవత్సరాల వయసు వారికి 21 నుంచి 25 తేదీ వరకు, 12 నుంచి 18 సంవత్సరాల వయసు వారికి 28 నుంచి జూన్ ఒకటో తేదీ వరకు క్యాంప్ నిర్వహిస్తామన్నారు. ఇందులో ప్రధానంగా చిన్నారులకు కొత్త అనుభూతిని కలిగించేందుకు వీలుగా వినూత్న కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వన్య ప్రాణులు, బర్డ్‌వాచింగ్ తెలుసుకోవడం, గైడడ్ జూ టూర్, వన్య ప్రాణులకు అందించే వైద్య చికిత్స, వాటికి ఏర్పాటు చేసిన సౌకర్యాలను వివరిస్తామన్నారు. జూ వెటర్నరీ ఆస్పత్రిని సందర్శించే అవకాశం కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమాలు చిన్నారులకు విజ్ఞానాన్ని అందిస్తాయని ఉత్సాహవంతులు 9440810213 నంబరుకు ఫోన్ చేసి పేర్లు నమోదుచేసుకోవాలని కోరారు.

22న నృసింహ జయంతికి ఏర్పాట్లు



సమావేశంలో మాట్లాడుతున్న ఈవో శ్రీనివాసమూర్తి

సింహాచలం, మే 14: నృసింహస్వామి ఆవిర్భావ నక్షత్రం స్వాతిని పురస్కరించుకుని ఈనెల 22న నృసింహ జయంతిని, అదే రోజు ఆర్జిత స్వాతి నక్షత్ర హవనాన్ని నిర్వహించాలని వైదిక కమిటీ నిర్ణయించినట్టు సింహాచలం దేవస్థానం కార్యనిర్వహణాధికారి సింగాల శ్రీనివాసమూర్తి తెలిపారు. ఈ మేరకు కార్యాచరణపై వైదిక, ఇంజనీరింగ్ అధికారులతో మంగళవారం రాత్రి కల్యాణ మండపంలో సమావేశమై సమగ్రంగా చర్చించారు. నృసింహ జయంతి, స్వాతి నక్షత్ర హవనం ఒకే రోజు జరపాల్సి ఉన్నందున ఉత్తర రాజగోపురం ఎదురుగా ఉన్న పాత కల్యాణ గ్రౌండ్స్‌లో హోమం నిర్వాహణకు ఏర్పాట్లు చేయాలని ఈఈ బి.రాంబాబును ఆదేశించారు. స్వాతి హోమంలో పాల్గొనదలచని భక్తులు రూ.2500 చెల్లించి ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా పాల్గొనేందుకు అవకాశం ఉందన్నారు. హోమం టికెట్లు సింహగిరిపై పీఆర్వో కార్యాలయం లేదా ఏపీ టెంపుల్స్‌ఏపీ.జీవోవీ.ఇన్ వెబ్‌సైట్‌లో పొందవచ్చు నన్నారు. అదే రోజు సాయంత్రం 4 గంటలకు దేవస్థానానికి చెందిన కృష్ణాపురం గోశాలలో నృసింహ జయంతిని నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమాల్లో భక్తులు పాల్గొని అప్పన్నస్వామి కృపకు పాత్రులు కావాలన్నారు. సమావేశంలో ఏఈఓ ఎన్.ఆనందకుమార్, వీబీవీ రమణమూర్తి, కేకే రాజేంద్రకుమార్, నరసింహరాజు, ఈఈ డీజీ శ్రీనివాసరాజు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

రామాలయం వీధిలో రోడ్డుపైకి మురుగు



రహదారిపైకి చేరిన మురుగునీరు

విశాలాక్షినగర్, మే 14: జీవీఎంసీ 9వ వార్డు పరిధిలోని రామాలయం వీధిలోని మెయిన్ రోడ్డులోని కాలువ మూసివేయడంతో రహదారిపైకి మురుగు నీరు చేరుతోంది. దీంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. హనుమంతవాక నుంచి కైలాసగిరి కూడలి వరకు రోడ్డు విస్తరణ, కాలువ నిర్మాణ పనులు జరుగుతున్నాయి. కాలువలు ఎత్తు పెంచడంతో కైలాసగిరి కూడలి నుంచి హనుమంతవాక మార్గంలో పై నుంచి వచ్చే మురుగు కాలువలు అనుసంధానం చేయకపోవడంతో మురుగు నీటి వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. ఈ నేపథ్యంలో మురుగు నీరు ప్రధాన రహదారిపైకి చేరుతోంది. దీంతో స్థానికులు ఇబ్బందులకు గురవడమే కాకుండా, దుర్గంధం వ్యాపించడంతో సమస్యలు ఎదుర్కొంటున్నారు. సంబంధిత అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు.